ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 09, ఆగష్టు 2022 | 16 పేజీలు



2లో...

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

# అడవి దాటని.. రోదన

## ఆదివాసీలను చేరని అభివృద్ధి ఫలాలు



- కన్నీళ్లు తుడవని కంటితుడుపు చర్యలు
- మ్యూజియాల నిర్మాణంతోనే మురిసిపోతున్న ప్రభుత్వాలు
- ఏళ్లు గడిచినా అందని పోడు భూముల పట్టాలు
- ఏజెన్సీలో ఆగని ఫారెస్ట్ అధికారుల ఆగడాలు
- పోలవరంతో ఆనవాళ్లు కోల్పోబోతున్న ఆదివాసీ పల్లెలు

2 లో..



నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ప్రభాతవార్త ప్రతినిధి భద్రాద్రికొత్తగూడెం

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను మ్యూజియాల్లో చూస్తూ మురిసిపోతున్న పాలకులు అభివృద్ధి ఫలాలను అడవిబిడ్డలకు అందజేయటంలో పూర్తిగా విఫలమవుతూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసీ పల్లెల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి గోచరించటం లేదు. అడవితల్లినే నమ్ముకుని పొట్టపోసుకుంటున్న ఆదివాసీ గిరిజనుల నోటికాడ బువ్వను లాగేసుకునే రీతిలో పోడు భూములకు వారిని దూరం చేస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. ఏళ్ల తరబడి పోడుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నా వారికి పట్టాలివ్వకపోగా ఫారెస్ట్ సిబ్బంది చేతికొచ్చిన పంటలను సైతం ధ్వంసం చేస్తున్న తీరు ఆవేదనకు గురిచేస్తోంది. గత సమైక్య ప్రభుత్వాలకన్నా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల పట్ల కాస్త కరుణ చూపినప్పటికీ దశాబ్దాల కాలంగా వెన్నాడుతున్న దారిద్ర్యం ఆదివాసీలను వదలనంటుంది. తెలంగాణ సర్కారు కాస్త ముందడుగు వేయడం ద్వారా ఆదివాసీ గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చటం.. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించటం కొంతలో కొంత ఆదివాసీలకు దక్కిన అభివృద్ధి ఫలాలుగా చెప్పవచ్చు.

---

## విద్యార్థులను చదువుపరంగా ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయాలి

- ప్రతి సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హెచ్ఎంలతో టెలికాన్ఫరెన్స్
- 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల స్థాయి నుండి ఘనంగా నిర్వహించాలి
- ఆ మూడు పాఠశాలల్లో విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా చూడాలి
- ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

16 లో..



# కమలం గుర్తుపై.. దేశం అభ్యర్థి?

అశ్వారావుపేట నియోజకవర్గంలో విచిత్ర సమీకరణలు



**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోది-టిడిపి అధినేత చంద్రబాబుల తాజా కలయిక క్రమం.. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్త అనుమానాలకు తెరతీయించింది. తెలంగాణాలో త్వరలో రాబోయే ఎన్నికల్లో దేశం క్యాడర్‌మీద భాజపా కన్నేసిందనీ.., ఎలాగూ ఆ పార్టీ ఇక్కడ కానీ పారేసినందున..,ఈశక్తిని వాడేసుకునేందుకు జాతీయ స్థాయిలో కమలనాధులు ప్రణాళికలు సిద్ధం చేశారని..,అధికార టీఆర్ఎస్‌ని ఓడించడానికి అవసరమైన ఏచిన్ని అవకాశాన్నీ వదలుకోకుండా ఢిల్లీ పెద్దలు కసిగా పనిచేస్తున్నారని ఇక్కడి రాజకీయ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతున్నది. ఎవరైతే అశ్వారావుపేట నుంచి సైకిల్ అబ్యర్థిగా ఉండబోతారో.. వారిని కమలం గుర్తుపై నిలబెట్టేందుకు సమాలోచనలు జరుగుతున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది.

2 లో..

- బిజెపి విజయానికి ఆసక్తికర వ్యూహాలు
- మోదిని బాబు కలవడంపై కొత్త ప్రచారాలు

# అడవి దాటని రోదన

(మొదటి పేజీ తరువాయి..)

ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు తమ అస్తిత్వం కోసం ఎన్నో అలుపెరగని పోరాటాలు చేస్తూ 1982 ఆగష్టు 9న జెనివాలో అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీల సంరక్షణ కొరకు రూపొందించిన చట్టాలను ఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1982 నుండి 10 సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలపై సమగ్ర అధ్యాయనం చేసి 1994 నుండి 2014వ సంవత్సరం వరకు ఆదివాసీ అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగష్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రకటించింది. ఆదివాసీ దినోత్సవం రోజున ఆదివాసీల హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ, ఆదివాసీలకు అండగా నిలబడి పోరాడిన పోరాట యోధుల గురించి స్మరించుకుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 36 తెగలకు చెందిన ఆదివాసీలు ఉండేవారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో 16 తెగల వారు నివసిస్తున్నారు. వీరిలో ముఖ్యంగా గోండు, కోలం, ప్రధాన్, తోటి, అంధ, మన్నెవార్, చెంచు, నాయకపోడు, కోయ, కొండరెడ్డి తదితరులు తెలంగాణలో నివసిస్తున్నారు. ఈ తెగలకు ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉంటారు. వీరు ఎక్కువగా ధింసా నృత్యం, గోదుల గుస్సాడి నృత్యం, దండారి కోలాట నృత్యం, సామంతుల మయూర నృత్యం, జోడియా, పూలపండ్ల నృత్యాలు, చెంచు నృత్యం, లంబాడీ, కోయ నృత్యాలు, కొండరెడ్ల కళాసంస్కృతి నృత్యం, ఈటల పండుగ, గిరిజనుల సంగీత వాయిద్యాలు వంటి రకరకాల నృత్యాలతో నాగరిక సమాజాలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నివసిస్తూ ఉంటారు. ఆధునిక సమాజంలోని కట్టుబట్టలను కొంతమంది అలవరుచుకున్నా .. నేటికి అనేకమంది వారి సాంప్రదాయ దుస్తుల లోనే జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు ఆదివాసీలు, కొండరెడ్ల కొరకు ఐటిడిఏల ద్వారా పక్కా గృహాలు నిర్మించి వాటిలో నివాసం ఉండమని ప్రోత్సహించినా నేటికి అనేక మంది ఆ పట్టా గృహాల పక్కన గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటారు. మూఢనమ్మకాలను ఎక్కువగా నమ్ముతూ జీవనం సాగిస్తారు.

**-నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ గ్రామాలు**

**-పోడు రగడతో ప్రశాంతత కోల్పోయిన ఆదివాసీ గ్రామాలు**

ప్రభుత్వాలు పాలకులు మారినా .. ఆదివాసీల తలరాతలు మారడం లేదని తమ హక్కుల కోసం నిరంతరంగా గళం విప్పుతూనే ఉన్నామని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. అదేవిధంగా ఆదివాసీలను నిరక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం వెంటాడుతూనే ఉన్నాయని, స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికి అనేక గిరిజన గ్రామాల్లో రవాణా, విద్యుత్ సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో గిరిజన గ్రామాలలో నేటికి విద్య, వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిందని, తమ వెనకబాటు తనానికి మరో గిరిజన తెగ కారణంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఎస్టీ జాబితానుండి లంబాడీలను తొలగించాలంటూ ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఉపాధి, విద్య అవకాశాలన్ని లంబాడీ తెగకే దక్కడంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీలు మండిపడుతున్నారు. ఆదివాసీల కొరకు అనేక చట్టాలు అమలులో ఉన్నా .. వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదంటూ ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రక్షణ కవచంగా చెప్పబడే సెక్షన్ 1/70యాక్ట్‌ను అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదని, ఇది చాలదన్నట్లుగా మూలిగే నక్కపై తాటికాయ పడుతున్నట్లుగా ఆదివాసీల ఉనికిని కాపాడే జీవో నెంబర్ 3ను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన జీవోతో ఆదివాసీల మనుగడే ప్రశ్నార్థకరంగా మారిందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 సవరణతో ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ళ తరబడి పోడు భూములను దున్నుకొని అదే భూముల్లో ఇండ్లు నిర్మించుకుని బ్రతుకుతున్న అనేక మంది గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలను అందజేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గాలికి వదిలేశారని, నిత్యం అధికారులకు – గిరిజనులకు మధ్య నిప్పు రాజేసే పాలకులు చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. నేడు తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసీలకు అత్యంత సమస్యాత్మకంగా మారిన పోడు భూముల వ్యవహారాన్ని ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ రోజునైనా పరిష్కారం చూపించి ఆదివాసీలపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని కోరుతున్నారు.

**తెలంగాణ ప్రభుత్వ హయాంలో...**

ఆదివాసీల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ సర్కారు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు చేయూతనిస్తూ ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నది. అనేక దశాబ్దాలుగా "మావ నాటే మావ రాజ్" మా గూడెల్లో మా పాలన అంటూ ఆదివాసీ గిరిజన బిడ్డలు కన్న కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చింది. ఆదివాసీ గూడెలు, గిరిజన తండాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3,146 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి ఈ పంచాయతీలలో గిరిజనులకే పాలించే అధికారం కల్పించింది. ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ భవనాలు నిర్మించడానికి రూ. 25లక్షల చొప్పున నిధులు కేటాయించింది. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి కొరకు సుమారు రూ.1000 కోట్లు కేటాయించి గిరిజన గూడెంలు, తండాల రూపరేఖలను మార్చి వేసింది. అదేవిధంగా హైద్రాబాద్ నడిబొడ్డున ఆదివాసీ, బంజారా భవనాలు నిర్మించింది. గోండు పోరాట యోధుడు రాంజీగోండు పేరిట రూ.15కోట్లతో స్మారక మ్యూజియం నిర్మాణానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. గిరిజన సంస్కృతికి ప్రతీకలుగా రాష్ట్రంలో ఆరు మ్యూజియాలను ఏర్పాటు చేసింది. అందులో హైద్రాబాద్‌లో నెహ్రూ గిరిజన మ్యూజియాన్ని పూర్తిస్థాయి గిరిజన సంస్కృతితో నిర్మించింది. భద్రావలంలోని కోయ, కొండరెడ్డిమ్యూజియం, మన్ననూరులో చెంచులక్ష్మి, కెరమిరిజోడేఘాట్‌లో కొమరంభీం, మేడారంలో సమ్మక్క సారలమ్మల మ్యూజియం, కానాపురం అశోకనగరంలో కోయ మ్యూజియంలోను నిర్మించింది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పిస్తూ ప్రోత్సాహకం కల్పిస్తున్నది. జీసీసీతో పాటు భద్రావలం, ఏటూరునాగారం, ఉట్నూరు ఐటిడిఏ పరిధిలో స్వయంసహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి "గిరి బ్రాండ్" పేరుతో అటవీ ఉత్పత్తులను సేకరించి అట్టి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. జీసీసీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 18 పెట్రోల్‌బంక్‌లు నిర్వహిస్తుండగా మరో 19 కొత్త బంకులను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు రూపొందించింది. గిరిజనుల కోసం 22 డిగ్రీ కాలేజీలు, 3467 గిరిజన ఆవాసాలను నిర్మించింది. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజన బంధు పాలన కొనసాగిస్తుందని, దేశంలో 16 కోట్లమంది గిరిజనుల జనాభా ఉంటే కేంద్ర ప్రభుత్వం 8 వేల కోట్ల బడ్జెట్‌లో కేటాయించిందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38లక్షల గిరిజనులకు 16,655 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిన ఘనత ఒక సీఎం కేసీఆర్‌దేనని ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ విద్యాఅవకాశాల కల్పనతో పాటు నిరుద్యోగులకు శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇటీవల భద్రాచలం ఐటిడిఏలో జరిగిన పాలకమండలి సమావేశంలో పేర్కొన్నారు.

**-పోలవరం ... గిరిజనుల పాలిట శాపం**

పోలవరం నిర్మాణం గిరిజనుల పాలిట శాపమని, పోలవరం నిర్మాణంతో మైదాన ప్రాంతాలకు లబ్ధిపొందితే శాపం గిరిజనులు అనుభవించాలా అని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య ఆరోపించారు. పోలవరం నిర్మాణంతో వందలాది గిరిజన గ్రామాలు ఉనికిని కోల్పోతున్నాయని, గిరిజన సంస్కృతి కాలగర్భంలో కలిసిపోతుందని ఆరోపించారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన లేని పాలకులు వలన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికే జీవో నెంబర్ 3 రద్దు చేయడం ద్వారా ఎస్టీ రిజర్వేషన్‌లో ఆదివాసీలు నష్టపోయారని ఆరోపించారు. జీవో నెంబర్ 3 రద్దు తరువాత ఆదివాసీ ప్రాంతాలలో గిరిజనేతరులే ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని, ఎక్కడ గిరిజనులకు ఉద్యోగాలు వచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఇక్కడ ఆదివాసీల పాలిట పండుగ కాదని, ఉనికిని కాపాడుకోవడానికి చేసే పోరాటమని ఆవేదన వ్యక్తం చేశారు.

# కమలం గుర్తుపై దేశం అభ్యర్థి?

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే నిజమైతే ఖచ్చితంగా ఇది మాస్టర్‌ప్లానే అనే అభిప్రాయాలూ ఉన్నాయి. అదెలాగంటే...,తత్తిమా అసెంబ్లీ సీట్ల సంగతెలా ఉన్నా..,ఈ సెగ్మెంట్‌లో దేశం పార్టీకి ఇప్పటికీ గట్టి ఓటుబ్యాంకు ఉన్నది. 2009లో కొత్తగా ఈ స్థానం ఏర్పడ్డదగ్గర్నుంచి నేటిదా కా జరిగిన మొత్తం 3 సాధారణ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ముందు 2018 సంగతి చూద్దాం. మెచ్చా నాగేశ్వరరావు కాంగ్రెస్ తదితర పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి నుంచి పోటీచేస్తే ఆయనకు 61వేల124 ఓట్లు వచ్చాయి. మొత్తం పోలైన ఓట్లలో ఇది 48శాతం. సమీప ప్రత్యర్థి టిఆర్‌ఎస్ క్యాండిడేట్ తాటి వెంకటే శ్వర్లు 48వేల 007 ఓట్లు తెచ్చుకున్నారు. 10శాతం తేడాతో టిడిపి విజయం సాధించింది. అలానే 2014 లో కూడా ఇదే ఫలితాలను గమనిద్దాం. ఆనాడు వైఎస్‌ఆర్‌సిపి నుంచి బరిలో ఉన్న తాటి వెంకటేశ్వర్లుకి 49వేల546 ఓట్లు, టిడిపి నుంచి పోటీచేసిన మెచ్చా నాగేశ్వరరావుకి 48వేల 616 ఓట్లు పోలయ్యాయి. కేవలం 930ఓట్ల తేడాతో టిడిపి ఓడిపోయింది. 2009 సంగతిని చూసి నా కొంచెం ఇంచుమించుగా ఒకే విషయాన్ని సూచిస్తున్నది. ఆనాటి ఎన్నికల్లో టిడిపి మద్దతుతో సిపిఎం అభ్యర్థిగా నిలబడ్డ పాయం వెంకటేశ్వర్లుకి సుమారు 41వేల76ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి వగ్గెల మిత్రసేనకు 46వేల183 దక్కాయి. కేవలం 5107ఓట్ల స్వల్ప మెజారిటీతో మిత్రసేన బయటపడ్డారు. ఈ మూడు ఎన్నికలూ చెబుతున్నదేమంటే అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి 45 నుంచి 50వేల దాకా తిరుగులేని ఓటుబ్యాంకు ఉన్నదనేది చాలా ఖచ్చితంగా చెప్పగలం. దీంతో పాటు బిజెపికి కూడా ఎంతోకొంత బలముంది. దీనికితోడు ప్రజల్లో రాజకీయ ఆలోచనలు కూడా వేగంగా మారుతున్నాయి. అటు అధికార టిఆర్‌ఎస్, ఇటు కాంగ్రెస్ వంటి ప్రధాన పార్టీల సానుభూతి పరులు కూడా ఈ రెండు పార్టీలతో మొహంమొత్తిఉన్నట్లు చాలామంది ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. "వేస్ట్–ఈ సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తి చెప్పి, భారతీయ జనతాపార్టీని ఈ సారి ఎలాగైనా ఆదరించాల్సిందే" అంటూ ఈరెండు పార్టీల్లోని చాల మంది ప్రముఖులు ప్రభాతవార్తతోనే అనడం గమనార్హం. అంటే బిజెపి మునుగుతో కాలుదువ్వే బలమైన టిడిపి క్యాడర్‌కి ఇతరపార్టీల సానుభూతి కూడా తోడైతే జాతకాలు తల్లకిందులవడం పెద్ద కష్టమేం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవ ుతున్నాయి. అందుకని దేశం క్యాడర్‌తో కమలం పల్లకీ ఎక్కేందుకు ముందుకొస్తే..,మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా చిల్లులు పడేలానే వాతావరణం కనిపిస్తున్నది. మరి ఈ వార్తల్లో ఎంతవరకూ నిజముందో తెలియదు కానీ.., ప్రతిపాదనలున్నాయని మాత్రం విపరీతంగా ప్రచారమ వుతున్నాయి. చివరిగా మరోమాట. 2009–2018 సంవత్సరాల మధ్య జరిగిన ఎన్నికల వివరాలివి. మరి 2018 తరువాత ఈ నాలుగేళ్ళ కాలంలో...,టిఆర్‌ఎస్ పాలన ద్వారా ఆ టిడిపి ఓటు బ్యాంకు చెక్కుచెదరకుండా అలాగే ఉంటుందా...,అనే వాదనలూ ఉన్నాయి. టిడిపి ఓటు ఉందా చెదిరిందా అనేదాన్ని కాస్త పక్కనపెడితే అసలు టిఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల్లోని సాంప్రదాయ ఓట్లు పదిలంగా ఉన్నాయో లేదో కూడా చూసుకోవాలి. ఎందుకంటే ఈరెండిట్లోనూ ఇంటిపోరు తీవ్రంగా ఉన్నది. దాన్ని జాగ్రత్తగా ఇద్దరూ సరిచేసుకునే అవకాశాలూ ఉన్నాయి.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 8**

ప్రజావాణి దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లాప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారానికై ఆదేశాలిస్తూ దరఖాస్తులను ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా పాలేరు గ్రామస్థులు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కొరకు దరఖాస్తు చేయగా, కలెక్టర్ చర్యలకై తహశీల్దార్‌ను ఆదేశించారు. రఘు నాథపాలెం మండలం బి.వెంకటాయపాలెంకు చెందిన వెంపటి రాధాకృష్ణ, పారిశుధ్య నిర్వహణ, నీరు నిల్వలేకుండా చేయడం, ఇంకుడుగుంతల ఏర్పాటుకు కొరగా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై తెలిపారు. బల్లేపల్లి నుండి ఎస్.కె.అబ్బాస్‌బేగ్ ఖబరస్తాన్ ఏర్పా టుకు కొరగా తహశీల్దార్, పంచాయతీ అధికారులకు చర్యలకై కలెక్టర్ తెలిపారు. రోటరీనగర్, ఖానాపురం హవేలీకి చెందిన బయ్యని సువర్ణ డబుల్‌బెడ్‌రూమ్ మంజూరు కొరకు దరఖాస్తు చేయగా చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ముస్తఫా నగర్ నుండి వి.మోహన్‌కృష్ణ తాను వికలాంగుడినని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించమని దరఖాస్తు సమర్పించగా చర్యలకై కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెనుబల్లి మం డలం అడవిమల్లేల గ్రామం నుండి జొన్నలగడ్డ నాగేశ్వ రరావు భూ సమస్యపై ఇచ్చిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యలకై తహశీల్దార్‌ను ఆదేశించారు. రఘునా థపాలెం మండలం వి.వి.పాలెం అంగన్‌వాడీ ఆయా తనకి వచ్చే వితంతు పింఛను నిలుపుదల చేశారని, తిరిగి మంజూరుకు కొరగా చర్యలకై డీఆర్డీవోకు దరఖా స్తును ఫార్వర్డ్ చేశారు. కొణిజర్ల మం డలం చిన్నము నగాల గ్రామానికి చెందిన లక్ష్మి కళ్యా ణలక్ష్మి పథకం డబ్బులు మంజూరుకు కొరగా ఆర్డీవోను చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో భార త స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహ ణకై కలెక్టర్ సూచ నలు చేశారు. రెండు వారాలు నిర్వహించే వేడుకల షె డ్యూల్ అందజేసినట్లు, అన్ని కార్యక్రమాల్లో అధికా రులు, సిబ్బంది అందరూ భాగ స్వామ్యం కావాలన్నారు. స మన్వయంతో వేడుకలను విజయవంతం చేయా లన్నారు. అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్.మధుసూదన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు ఘాతుకం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని చంద్రిగూడెం – ఎలకనగూడెం గ్రామాల మధ్య రోడ్డు పనుల కోసం వెళ్తున్న లారీతో పాటు లారీపై పై ఉన్న జేసీబీను మావోయిస్టులు సోమవారం దగ్ధం చేశారు. దుమ్ముగూడెం మండల సరిహద్దు గ్రామమైన పైడిగూడెం గ్రామం నుండి కిష్టారం, జేబురుగొండ వెళ్ళే రహదారిలో ఒక లారీపై జేసీబీని తీసుకుని రోడ్డు పనుల నిమిత్తం పోటకపల్లి బేస్ క్యాంపునకు వెళ్తుండగా చంద్రుగూడెం, ఎలకనగూడెం గ్రామాల మధ్యసాయుధులైన మావోయిస్టులు, వారి అనుచరులు లారీని ఆపి డ్రైవర్ వద్ద తాళాలు అడగగా అందుకు డ్రైవర్ నిరాకరించడంతో డ్రైవర్‌ను చితకబాది తాళాలు తీసుకుని ఆ లారీలో ఉన్న మరో ఏడుగురిని దింపి లారీ ట్యాంకర్‌ను గొడ్డలితో పగలకొట్టి నిప్పు పెట్టారు. లారీతో పాటు లారీపైన ఉన్న జేసీబీని కూడా తగులబెట్టారు. అనంతరం అక్కడి నుండి సాయుధ మావోలు వారి అనుచరులు సమీప అడవి ప్రాంతంలోకి వెళ్ళినట్లు సమాచారం. జరిగిన సంఘటన గురించి లారీ డ్రైవర్‌తో పాటు లారీలో వెళ్తున్న మరో ఏడుగురు సమీప ఎలకనగూడెం బేస్‌క్యాంపుకు వెళ్ళి సమాచారం అందించారు. ఇదిలా ఉండగా ఎలకనగూడెం గ్రామాలవైపు సంతకు వెళ్తున్న సంత వ్యాపారస్తులను కూడా మావోలు ఆపి వారి వద్ద నుండి కొంత సరుకును తీసుకున్నట్లు సమాచారం.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మెడికల్ షాప్ దగ్ధం

*కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త*

కల్లూరు మెయిన్ సెంటర్‌లో గల సౌమ్య మెడికల్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. సోమవారం ఉదయం గం. 8.00ల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. హైద్రాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా విషయం తెలుసుకుని ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సానుభూతి తెలిపారు. ఆయా సంబంధిత అధికారులను ఘటన పట్ల తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షాప్



నుండి నల్లటి పొగలు దట్టంగా అలుముకోవడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మెడికల్ షాప్‌లో మంటలు వ్యాపించి ఉంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు మెడికల్ షాప్ నిర్వాహకులు బస్విరెడ్డి తెలిపారు. కల్లూరు ఎస్ఐ వెంకటేష్ సంఘటన జరిగిన ప్రదేశంకు చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్, ఎస్ఐ వెంకటేష్, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న పాఠశాల

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వర్షపు నీరు,నిల్వ నీటితో చెరువును తలపిస్తుంది.దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ పాఠశాలలో 70మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ముచ్చర్ల, జాస్తిపల్లి రెండు గ్రామ పంచాయితీ పాలకవర్గాలు ఈ విషయమై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమస్య వర్షా కాలంలో రోజు రోజుకి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండటంతో వారు పడుతున్న బాధలు చెప్పలేని విధంగా ఉన్నాయి.విద్యార్థులు కనీసం తరగతి గదుల్లోకి కూడా వెళ్ళలేని విధంగా నీరు నిలబడింది.వంట గది పూర్తిగా నీటిలోనే ఉండి పోయింది.ఈ విషయమై సంబంధిత అధికారులు, పంచాయితీ పాలకవర్గాలు సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించి ఇక్కట్లను నివారించాలని,అనారోగ్యం బారిన పడకముందే తగు చర్యలు తీసుకొని ఆదుకోవాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు సోమవారం డిమాండ్ చేశారు.లేని ఎడల ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## హెల్మెట్ ధరించడం తప్పనిసరి

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ఎస్సై అన్నం కిరణ్‌కుమార్,హెడ్ కానిస్టేబుల్ షేక్ నూరుద్దీన్‌లు సోమవారం అన్నారు.ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి క్రాస్ రోడ్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు ప్రచారం నిర్వహించారు.హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలను,ధ రించక పోవడం వలన కలిగే అనార్ధాలను వివరించారు.హెల్మెట్‌ను ధరించి ప్రయాణించటం అన్ని విధాలా శ్రేయస్కరం అన్నారు.హెల్మెంట్ ధరించకపోతే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వేగాన్ని తగ్గించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కోరారు.పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజా శ్రేయస్సే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్‌లు గుగులోత్ రమేష్, ధారావత్ అంజయ్య, నరేష్, ద్విచక్ర వాహనదారులు, గ్రామస్తులు, ఆటో డ్రైవర్‌లు, ప్రయాణీకులు మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం,రాయలసునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## నన్ను క్షమించండి... ఇది నా తప్పే...

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**

జెండా దిమ్మెను అగౌరవ పరుస్తూ శేషగిరినగర్ సర్పంచ్ చేసిన నిర్వాకం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై సదరు సర్పంచ్ తన తప్పు తెలుసుకొని 'ఇది నా తప్పే... నాకు తెలియకుండా మా వాళ్లు జెండా దిమ్మెకు మేక కళేబరాన్ని కట్టేశారు'... నన్ను క్షమించండి... అంటూ వాట్సాప్ గ్రూప్‌లో క్షమాపణ కోరారు. అయితే మండల పంచాయతీ అధికారి మాత్రం అది జెండా దిమ్మె కాదు.. పార్టీ దిమ్మెనే... ఏ వార్త రాసినా ఒకసారి ఆలోచించి రాయాలని.. మీడి యా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ పెట్టడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి... ఎందుకంటే తానే తప్పుచేశానని సదరు ప్రజాప్రతినిధి ఒప్పుకున్నప్పటికీ అధికారి మాత్రం ఇది జెండా దిమ్మె కాదు... పార్టీ దిమ్మె అని చెప్పడం వెనుక ఆంతర్యమేంటని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అది పార్టీ దిమ్మె అయితే గ్రామస్తులంతా జెండా దిమ్మె అని... గత 15 సంవత్సరాలుగా అక్కడ జెండా ఎగురవేస్తున్నారని ఎందుకు అంటారు.. అంటే సదరు అధికారి సర్పంచ్ తప్పేమి లేదని చెప్పడానికే ఇలా చేస్తున్నారా అంటూ ప్రజలు అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అయినా ఏది నిజమో ఏది అబద్దమో తెలుసుకోకుండానే పత్రికల్లో ప్రచురితం చేయరుగా, జెండా దిమ్మెకు మేక కళేబరాన్ని కట్టి ఉంచిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా సదరు అధికారి మాత్రం మీడియా తప్పుగా రాసిందనే భావన వచ్చేలా పోస్ట్ చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలస్థాయి అధికారి ఒక సర్పంచ్‌ను వెనకేసుకురావడం ఏంటని, అయినా వాస్తవం కళ్లకు కనపబడినా తామేమీ చూడలేదన్నట్లుగా చెప్పుకురావడం వెనుక అసలు కారణాలు ఏంటని పలువురు చెప్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఎన్ఎం మృతి

*పినపాక, ఆగస్టు 8, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోగల పినపాక ప్రాథమిక వైద్యశాలలో కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎం నాలి సత్యవతి (33) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... కరకగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఏఎన్ఎం సత్యవతి జువరి విధులలో భాగంగా పినపాక పీహెచ్‌సీకి తన స్కూటీపై వెళ్తున్న క్రమంలో గోపాలరావుపేట వద్ద ట్రాక్టర్ ట్రాలీని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనంలో పినపాక వైద్యశాలకు తరలించగా అప్పటికే సత్యవతి మృతి చెందడం జరిగింది. ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ టీవీఆర్ సూరి కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఇల్లెందు ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలోని 16వ వార్డుకు చెందిన సిరిల్ ప్రీతమ్(18) అనే ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే 16 వార్డుకు చెందిన శ్రీదర్ కుమారుడు పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం ఉదయం సమయంలో కాళాశాలకు వెళ్లాలంటూ తల్లికి చెప్పి స్నానానికి వెళ్లాలంటూ పేర్కొన్నాడు. ఈ క్రమంలో తల్లి తనపనిలో ఉన్న సమయంలో గదిలోకి వెళ్లి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సిరిల్ ప్రీతమ్ మృతి చెందిన విషయాలన్ని తెలుసుకుని ఇల్లెందు ఏఎంసీ ఛైర్మన్ హరిసింగ్ నాయక్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జానిపాష, వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత ప్రీతమ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి ధైర్యం చెప్పారు. ఇదిలా ఉండగా విద్యార్థి మృతికి సంబందించిన కారణాలు తెలయాల్సి ఉంది.

## వెంపటిని పరామర్శించిన కాంగ్రేస్ నాయకులు

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*



కాంగ్రేస్ నాయకులు వెంపటి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వెంపటి రంగారావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న నేపదనయంలో వైరాలో వారి నివాసంకి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పార్టీ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బిసి మండల అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రేస్ నాయకులు ఏదునూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాము కాటుకు గురై పసికందు మృతి

*పెనుబల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



పాము కాటుకు గురై పసికందు మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొత్త కారాయిగూడెంకు చెందిన ముద్దంగుల తిరుపతిరావు, మహాలక్ష్మి దంపతులు కుటుంబంతో కలిసి సోమవారం తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో చిన్న కుమార్తె హిందు (9 నెలలు)ను పాము కాటేసింది. దీంతో హిందును చికిత్స నిమిత్తం పెనుబల్లి హాస్పటల్‌కు తరలించి చికిత్స అందించి అనంతరం అంబులెన్స్‌లో ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్ళి అక్కడ చికిత్స నిర్వహిస్తుండగా చికిత్స పొందుతూ పసికందు హిందు మృతిచెందింది. హిందు మృతితో ఆ కుటుంబంలో శోకసముద్రంలో మునిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతిరావుకు సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వలస కూలి మృతి

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



బ్రతుకుదెరువు కోసం పనికి వెళ్లిన వలస కూలీ మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం వెంకటియాతండాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. వెంకటియాతండాకు చెందిన వాంకుడోతు శ్యామ్‌లాల్(50) మహారాష్ట్రలోని బిగ్వాన్ గ్రామంలో పనికి వెళ్లి ఆదివారం మృతి చెందాడు అయితే సింగరేణి మండలానికి చెందిన ఓ రైల్వే కాంట్రాక్టర్ అతనితో పాటు మరికొందరిని రైల్వే లైన్‌లో పనినిమిత్తం కూలీలను తరలిస్తూ ఉంటారు 20రోజుల క్రితం ఈ క్రమంలో శ్యామ్‌లాల్‌ను కూలీలకు వండిపెట్టేందుకని అక్కడకు పంపారు కాగా ఆదివారం వారు నివసిస్తున్న ప్రాంతంలో మృతి చెందాడు. మృతదేహాన్ని సోమవారం వెంకటియాతండాకు తీసుకవచ్చారు. అయితే దీనికి సంబందించి ఈ విషయమై మండలంలో పలువురు రైల్వే కాంట్రాక్టు పనుల మీద ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లటం అక్కడ ఏవైనా సంఘటనలు జరిగిన తరువాత నివాసప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయానికి సంబందించి పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి బాధిత కుటుంబానికి కొంత నష్టపరిహారం చెల్లించేలా నిర్ణయించినట్లు సమాచారం

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*

ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబందించి బాదితురాలి తల్లిపిర్యాదు మేరకు కారేపల్లి పోలీసుస్టేషన్‌లో విచారణ నిర్వహిస్తున్నారు సింగరేణి మండలం దుబ్బతండాలో సోమవారం మధ్యాహ్నం మైనర్‌బాలిక ఇంటిపనులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఆంగోతు వంశీ,ఆంగోతు పుల్లారావు, మాలోతు వీరేందర్‌లు బాలిక ఇంటికి వచ్చి అత్యాచార యత్నానికి పాల్పడగా ఆమె ప్రతిఘటించి బిగ్గరగా అరవడంతో పక్కనే ఉన్న బంధువు అక్కడికి రావడంతో వారు పారిపోయారు ఈ విషయమై బాదితురాలి తల్లి కారేపల్లి పోలీసుస్టేషన్‌లో పిర్యాదుచేయగా ఎస్ఐ కుశకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాదు ్యలైన వారిపై పోక్సో చట్టం నమోదు చేసే అవకాశం కల్పిస్తున్నాయి.

## సావిత్రి మృతికి పలువురు సంతాపం

*ఎర్రుపాలెం,ఆగస్టు 8, ప్రభాతవార్త :*



జమలాపురం గ్రామానికి చెందిన మూల్పూరి సావిత్రి (72) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులైనమూల్పూరి శ్రీనివాసరావు, మూల్పూరి గోపీనాథ్, తుళ్ళూరు కోటేశ్వరరావులను కలిసి తమ సానుభూతిని తెలిపారు. సావిత్రి మరణానంతరం తన కళ్ళను ఖమ్మం నేత్రనిధి సంస్థకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చావా రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కొండపాటి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు,సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు,ఖమ్మంకు చెందిన గ్రానైట్ సంస్థల అధినేతలు వచ్చి మీతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశరక్షణ కోసం పోరాడుదాం

## మహాత్మగాంధీ బొమ్మ ముందు నిరసన

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మర్లపాటి రేణుక అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.బీ.నర్సా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, కేవిపీఎస్ జిల్లా అధ్యక్షులు కోరడ శ్రీనివాసులు మాట్లాడుతూ .. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏమాత్రం సంబంధం లేని నాయకులు ఈ దేశాన్ని పాలిస్తున్నారని, నాడు బ్రిటిష్ వాడు దేశాన్ని దోచుకుతింటే నాడు కార్పొరేట్ శక్తులకు దేశాన్ని, దేశసంపదను దోచిపెడుతున్నారని అన్నారు. నాటి తెల్ల దొరలు ఆహార పదార్థాలపై పన్నులు వేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడితే నేడు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఆహార పదార్థాలపై జీఎస్టీ వేసి పన్నుల వసూలు



చేస్తుందని విమర్శించారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్యం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టపరచుకుంటే వాటి అన్నింటిని కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని సౌభ్రాతృత్వాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని, నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని, కార్మికుల కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయడం దారుణమని అన్నారు. దేశంలో బిజేపీ అధికారంలోకి వచ్చాక ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేకులను,



మతోన్మాదులను ఈ దేశం నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ముందుగా మహాత్మగాంధీ విగ్రహానికి సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.బీ.నర్సా రెడ్డి, ఎం.వీ.ఎస్.నారాయణలు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగా, ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యు.జ్యోతి, డి.సీతాలక్ష్మి, జిల్లా నాయకులు నాదెళ్ళ లీలావతి, సీఐటీయూ నాయకులు పి.సంతోష్‌కుమార్, ఎం.నాగరాజు, జీ.లక్ష్మీకాంత్, రాము, కేవీపీఎస్ నాయకులు కృష్ణార్జునరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఐదు పంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు సహకరించండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో భద్రాచలం సీపీఐ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఐదు పంచాయతీలు తెలంగాణలో విలీనం చేసినందుకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలపక్ష నాయకులను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు. పోలవరం బ్యాక్ వాటర్ ప్రమాదం భద్రాచలంపై పొంచి ఉందని, శాశ్వత ప్రాతిపదికన జాతీయ ప్రాజెక్టు కావున కరకట్ట ఎత్తు పొడుగు పెంచాలని భద్రాద్రిని కాపాడడం కోసం కేంద్రం మీద ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. తెలంగాణలో కలవాలని ఐదు పంచాయతీల ప్రజల అభిప్రాయం కూడా ఉందని ప్రజల అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



అఖిలపక్ష నాయకులు పరిగణలోకి తీసుకుని దక్షణ అయోధ్యగా భద్రాచలానినన కాపాడాలని కోరారు. ఈ రౌండ్ టేబల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేవ్వరరావు, అకోజు సునీల్‌కుమార్, సీపీఐ నాయకులు లంకపల్లి విశ్వనాథ్ పాల్గొన్నారు.

## యువజన శిక్షణ కేంద్రంలో చదువును బట్టి శిక్షణ ఇవ్వాలి

### -ఏపీవో డేవిడ్‌రాజ్

*భద్రాచలం,ప్రభాతవార్త :*

గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఐటిడిఏ ద్వారా యువజన శిక్షణ కేంద్రంలో వివిధ శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పించే విధంగా సంబంధిత శిక్షణ సంస్థ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌లో నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వారి యొక్క విద్యార్హతను బట్టి వారికి వివిధ స్వయం ఉపాధి పథకాల కింద శిక్షణ తీసుకుని, ఎన్ఎస్‌డీసీ శిక్షణ సంస్థ సభ్యులను పిలిపించుకుని నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వారికి తప్పనిసరిగా శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి కృషి చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా బిటెక్, డిగ్రీ ఉన్నత చదువులు చదివిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు వారు చదివిన చదువును బట్టి, అర్హత ప్రకారం ఏ సంస్థలో శిక్షణ ఇవ్వాలో వారికి తప్పనిసరిగా శిక్షణ వారు జీవనోపాధి కల్పించుకునే విధంగా చూడాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో తప్పనిసరిగా పై చదువులు చదివిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు చాలా మంది ఉన్నారని, వారికి



నిరుత్సాహపడకుండా ప్రత్యేక శిక్షణ ఇచ్చి జీవన భృతి కల్పించాలని, అందుకు సంబంధిత జేడీఎంలు, సంస్థ ప్రతినిధులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి భీం, జేడీఎం హరికృష్ణ, ఎస్సీఏ శిక్షణ సంస్థ సభ్యులు నాగేందర్, హరిత, రజిత, రవిచంద్ర, శ్రీరాం, నిరంజన్, 8 శిక్షణా సంస్థకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏలకు దళిత శక్తి ప్రోగ్రాం మద్దతు




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్‌ఏలకు దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు మద్దతు పలికారు. రెవెన్యూ కార్యాలయం ఆవరణలో విఆర్‌ఏల సమ్మె శిభిరాన్ని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు సతీష్ మహరాజ్ సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహరాజ్ పిలుపుమేరకు విఆర్‌ఏల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని వారికి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఏలు డిమాండ్ చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు చంటి మహరాజ్, చిన్నబాబు మహరాజ్, నవీన్ మహరాజ్, నాగరాజు మహరాజ్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌లో జాతీయ జెండాలు అమ్మకం




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

75వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యాచరణను రూపొందించాయి. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్టాఫీసు కార్యాలయంలో జాతీయ జెండాలను రూ.25లకు విక్రయిస్తున్నట్లు పోస్టుమాస్టర్ తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలకు సైతం జాతీయ జెండాలను అందించాలని ఉన్నతాధికారుల ప్రణాళికల ప్రకారం ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్లు పోస్టుమాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గ్రంథాలయ గ్రామం నందు జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు తపాలా శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## వరదలకు నష్టపోయిన విలేకర్లకు రోటరీ క్లబ్ వితరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఇటీవల గోదావరి వచ్చిన భారీ వరదల వలన నష్టపోయిన బూర్గంపహాడ్ మండలంలోని విలేకరుల కుటుంబాలకు రెండు దుప్పట్లు, రెండు టవల్స్, ఒక చీర ఒక లుంగీతో కూడిన బ్యాగ్‌కిట్టును తెలంగాణ రాష్ట్ర మరియు గుంటూరు ప్రకాశం జిల్లా రోటరీ ఇంటర్నేషనల్ డిస్క్ 3150 గవర్నర్‌ఎలెక్ట్ డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి దంపతులు బూర్గంపహాడ్ మండల విలేకరులకు సాయం అందించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ .. వరదలలో తీవ్రంగా నష్టపోయిన నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలోని వరద బాధితుల కోసం గుంటూరు పట్టణ రోటరీ క్లబ్బులు రూ.12లక్షలు వెచ్చింది దుప్పట్లు, చీర, టవల్స్, లుంగీతో కూడిన కిట్లను అందజేశామని, అందులో భాగంగానే నిరంతరం సమాజ సేవ చేస్తూ సమాజంలోని ప్రజలకు వార్తలు చేరవేస్తూ ఎప్పటికప్పుడు సమాజాన్ని అప్రమత్తంగా చేస్తున్న విలేకరుల కుటుంబాలకు కూడా సహాయం చేయడం తమ ధర్మంగా భావించి రోటరీ ఇంటర్నేషనల్ గుంటూరు వారి క్లబ్బుల తరుపున బూర్గంపహాడ్ మండలంలోని విలేకర్లుందరికి సహాయం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూసిరెడ్డి, శంకర్‌రెడ్డి సతీమణి అన్నపూర్ణతో పాటు బూర్గంపహాడ్ మండల విలేకరులు, రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్సైడ్ ఉపాధ్యక్షులు డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మండలంలోని బూర్గంపహాడ్ బాలికోన్నత పాఠశాల, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షిల్‌గురుకులం పాఠశాల మరియు కళాశాలలోని ఉపాధ్యాయులకు విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బూర్గంపహాడ్ మండల ఇంచార్జ్ బెక్కంటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. విద్యార్థులను గాంధీ సినిమాకు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సూచనలు,సలహాలు ఇచ్చారు. పాఠశాల నుండి సినిమా థియేటర్లకు తీసుకువెళ్ళేటప్పుడు విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తిరిగి తీసుకొచ్చేటప్పుడు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్ శ్రీనివాస్‌నాయక్, రామకృష్ణ, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత అమలు చేయాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్ పనివారికి కూడా వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 60 ద్వారా ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వం పునరాలోచించి గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎండీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాననఇన అందజేశారు. మున్సిపల్ కార్మికుల వలే గ్రామపంచాయతీ వర్కర్స్‌కి కూడా జీవో నెంబర్ 4 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటల పనివిధానాన్ని అమలు చేయాలని, ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, అనిల్, గ్రామపంచాయతీ వర్కర్స్ సతీష్, పండు, రాము, వీరయ్య, అక్కమ్మ, సునీత, వెంకన్న, పుల్లయ్య, స్వరూప, జిగిరి పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకల జయప్రదానికి సహకరించాలి

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు



సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణంలో పలు స్వచ్ఛంధ సంస్థలు మరియు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వతేదీ నుంచి 22 వతేదీ వరకు నిర్వహించనున్న స్వతంత్ర భారతావని వజ్రోత్సవ వేడుకలలో ప్రజలు పాల్గొని జయప్రదానికి సహకరించాలని ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ సుజాత ఆహ్వానం మేరకు కార్యాలయంలో జరిగిన స్వచ్ఛంధ సంస్థల సమావేశానికి అద్యక్షతన వహించిన కొత్తూరు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో సత్తుపల్లిలోని స్వచ్ఛంధ సంస్థలకు మంచి గుర్తింపు ఉందన్నారు. వజ్రోత్సవ వేడుకలలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం చేసే కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్త గుర్తింపు తెచ్చే విధంగా సహకరించాలని కార్యక్రమాల అమలులో సహాయ, సహకారాలు అందించాలని కోరారు. స్వచ్ఛంధ సంస్థల సమన్వయ కర్త చిత్తులూరి ప్రసాద్, సుభాష్ యువజన సంఘం పీఎల్ ప్రసాద్, కొత్తూరు ప్రభాకర్‌రావు, గురు జ్యోతి గాదిరెడ్డి సుబ్బారెడ్డి,నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు నర్సింహారెడ్డి, లయన్స్‌క్లబ్ సత్యనారాయణ, దొడ్డ కృష్ణయ్య, వాసవి క్లబ్ పురుషోత్తం, జాగృతి సాగర్, ఫుడ్ బ్యాంక్ లాల్ ఖాన్, ఆర్ ఫౌండేషన్ రాధాకృష్ణ, యు వసేన సమితి రాజు, సృజన గట్టే వా సు, కిరాణా మర్చంట్ వనమా వాసు, మిషన్ నీడి సహాయకులు, యుఉవ భారత్ శక్తి క్రాంతి, వేడుకలకు గు సూచ నలు, సల హాలు తెలుపుతూ తమ సంపూర్ణ సహకా రాలు మున్సిపల్ కార్యాలయానికి ఉంటుంద న్నారు. తమకు కేటాయించిన బాధ్యతలు, తేదీల వారిగా విజయవంతం చేస్తామని కమిష నర్ సూజతకు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, పలు స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు హామీ ఇవ్వడం జరిగింది.

# బేతుపల్లి చెరువుకు జల కళ -18 అడుగులకు చేరిన నీటి మట్టం



సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలంలో పెద్ద చెరువుగా కొనసాగుతున్న బేతుపల్లి చెరువు గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల మూలంగా పూర్తి స్థాయిలో నిండి జల కళ సంతరించుకుంది. బేతుపల్లి చెరువు కింద 5వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాల ప్రభావం మూలంగా చెరువు నీటి మట్టం 16 అడుగులకు గాను వర్షాల ప్రభావం వల్ల పై నుంచి కాలువలు మరియు చెరువులు నిండి అలుగులు పారడంతో పెద్ద ఎత్తున్న ఈ చెరువుకు అంచనాకు మించి అధనంగా రెండు అడుగులు నీరు చేరింది. ఈ చెరువులో నిండినటువంటి నీటిని ఇ టీవల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నీటి పారుదలశాఖ అధికారుల ఆధ్వర్యంలో నీటిని వేంసూరు మండలంలోని 46 చెరువుకుల నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ నీరు ఆయా చెరువులకు పుష్కలంగా చేరడంతో వేంసూరు మండల ప్రాంత రైతులకు నీటి ఆధారం లేక పంటలు పండక కరువు కాటకాలతో ఉంటున్న రైతులకు ఈ నీరు దిగువ చెరువులకు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బేతుపల్లి చెరువుకు వరద ఉధృతి పెరగడంతో నీటి పారుదలశాఖ అధికారులు నిత్యం ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తున్నారు. ఈ బేతుపల్లి చెరువు నీటిద్వారా రామానగరం, గంగారం, తాళ్లమడ, సిద్దారం,బేతుపల్లి, కొత్తూరు, సధాశివునిపాలెం,గౌరిగూడెం తదితర గ్రామాలకు చెందిన ంరైతాంగం ఈ చెరువునీటి ద్వారా వరి సాగు చేస్తున్నారు. సకాలంలో కురిసిన

వర్షాల వల్ల చెరువు పూర్తి స్థాయిలో నిండటంతో ఖరీఫ్ సీజన్ పంటలకు నీరు పుష్కలంగా చేరిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువుకు 12 వేల 213 క్యూసెక్కుల నీరు చేరుతుందని ఇంజనీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు.

# వ్యవసాయ కూలీలు ధరలు పెరగాలని ప్రదర్శన



మధిర, ఆగస్టు 8, ప్రభాతవార్త : మండల ఉన్నత అధికారులే మండల వ్యాప్తంగా ఉన్న కౌన్సిలర్స్ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలను సమావేశ ఏర్పాటు చేసి వ్యవసాయకార్మిక చట్టం ప్రకారం వివిధరకాల పనులకు రోజు కూలీ పెంచాలని అసంఘం పట్టణ కార్యదర్శి తెలప్రోలు రాదాకృష్ణ పిలుపునిచ్చారు. వ్యవసాయ కూలీలు తమకు ధరలు పెంచాలని మధిర పట్టణంలో కూలీలు పెద్దసంఖ్యలో అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన చేసి డిప్యూటీతహాశీల్దార్ రాజేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాదాకృష్ణ మాట్లాడుతూ....పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయాల దరలు,వైద్యం, పిల్లల చదువులు ఖర్చులు విపరీతంగా పెరిగాయని, పెరిగిన ధరల వలన ఏం కొనేటట్లు , తినేటట్లు లేదని వ్యవసాయ కూలీలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారని అన్నారు. మధరి పట్టణంలో ఉన్న వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పని కూడా లేక మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలోకి పొలంపై పనిచేయటానికి వెలుతున్నారని,కూలీల తమ ఇబ్బందులను అర్ధం చేసుకొని మధిర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతనిధులతో సమావేశం ఏర్పాటు చేసి కూలీ చట్టాలను అమలు చేసే విధంగా ప్రజా ప్రతినిధులను సమావేశపరిచి కూలీ చట్టాలను అమలు చేసి కూలి ధరలను పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భూమిలేనికూలీలందరికి రూ. 5లక్షలు ఇన్సూరెన్స్ కూలి బంధు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘం నాయకులు మద్దాల ప్రభాకర్, పాపినేని రామనర్సయ్య, పొడకంటి మురళి, వుట్లా శంకర్‌రావు, శీలం నర్సింహారావు,మందా సైదులు,పల్లెకంటి విల్సన్ మూతామేస్త్రీలు కూలీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరుకు సిద్దం

మధిర,ఆగస్టు 8, ప్రభాతవార్త : ప్రజల సమస్యలపై రాజులేనిపోరాటానికి సిద్ధమౌతున్నట్లు 30జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణిలు సోమవారం పేర్కొన్నారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన వారు మధిరలో విలేకరులతో మాట్లాడుతూ. ప్రజా సమస్యలపైగత 25సంవత్సరాల వామపక్ష పార్టీలుగా సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజా సమస్యల పరిషానకరంలో కొనసాగుతున్న అలసత్యం పేదవాడిపై పెడుతున్న పన్నుల బారాలు నిత్యవసర వస్తువుల ధరలు దళిత అంశాలతో పాటు రైతు సమస్యలపై సమగ్ర కార్యాచరణతో రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలకు సిద్ధమౌతున్నట్లు తెలిపారు. వామపక్ష భావజాలానికి ఉద్యమాలకు పురిటిబిడ్డగా ఉన్న మధిర ప్రాంతంలో రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల్లో వామపక్ష పార్టీగా తమ సత్తాను చూపెట్టేందుకు గ్రామస్దాయి నుంచి పార్టీని బలోపేత చేసేందుకు సిద్దమౌతున్నట్లు వారు పేర్కొన్నారు. అధికారం లేకున్నా ప్రజల పక్షాన ఎన్నటికి నిలిచేది కమ్యూనిస్టులే అన్న భావన ప్రస్తుతం ప్రజల్లో నెలకొన్నదనిఆ నమ్మకాన్ని మరీంత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి సమిష్టి ఉద్యమ పోరాటాలకు సిద్దమౌ తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళి కలతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిం చాలని, ఈ క్రమంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్దిక స్వాలంబన చేకూర్చే దిశగా పటిష్టమైన దళిత బంధు లాంటి పథకానలు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉన్నదిన




# వెంకన్న సన్నిధిలో అష్టోత్తర కలిశాభిషేకం

ఎర్రుపాలెం,ఆగస్టు 8, ప్రభాతవార్త :



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురంశ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో పవిత్రోతనసవాలలో భాగంగాసోమవారం ఘనంగా అష్టోత్తర కలిసాభిషేకంను ప్రదానఅర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆద్వర్యంలో వేద పండితులు



విజయకృష్ణ,అర్చకులు నిర్వహించారు. పవిత్రోత్సవాలు నేటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం స్వామివారియాగశాలలో పవిత్రమాలలకు ధాన్యాదివాసం, పుష్పాదివాసం వంటి వైదికక్రియలతో పాటు అష్టోత్తర కలశాబిషేకాన్ని నిర్వహించారు. అనంతరం గత 2రోజులుగా పూజలు అందుకున్న పవిత్ర మాలలను స్వామి వారి ఆలయంలోనిమూలవరులకు,ఉతనసవమూర్తులకు, అన్ని ఉప ఆలయంలలోని మూలవర్లకు పవిత్ర మాలల దారణ చేశారు. ప్రాత: కాలమున యాగశాల నందు పురుషసూక్త హోమం,రుద్రహోమం,నవగ్రహ హోమం, వాస్తు హోమంలను వేద పండితుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వరాఇ అష్టోత్తర కలశాలను శ్రీవారి పాదం వద్దకు భక్తులందరి గోవింద నామస్మరణల మధ్య తీసుకొని వెళ్ళి అభిషేకించారు. సాయంత్ర లక్ష తులసి మాల అర్చన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్దానం వ్యవస్దాపక దర్మకర్తలు ఉప్పలకృష్ణమోహన్‌శర్మ, ఉప్పల వెంకటజయదేవశర్మ, సూపరింటెండెంట్ బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగాలు ధర్నా

మధిర, ఆగస్టు 8, ప్రభాతవార్త :



విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణచేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మధిర సబ్ డివిజన్ లోని విద్యుత్ ఉద్యోగులు సోమవారం నిరసనతో దర్నా నిర్వహించారు. ఉద్యోగులు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విద్యుత్ చట్ట సవరణ బిల్లు సహితుకం కాదని పేర్కొన్నారు. మనలాంటి దేశంలో ఈ బిల్లు వల్ల పేద మధ్య తరగతి వర్గాల ప్రజలపై పెనుబారంతో పాటు విద్య సంస్థలో ఉనికి ప్రశ్నార్ధకం కానున్నదనిపేర్కొన్నారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగాజరుగుతున్న నిరసనలలో భాగంగా మధిర సబ్ డివిజన్ పరిధిలోని మధిర, ఎర్రుపాలెం మండలం సభ్ డివిజన్, విద్యుత్ రెవిన్యూకార్యాలయంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ,కార్మిక,ఉద్యోగులు మధిర సభ్ డివిజన్ కార్యాలయం ఎదుట మహాదర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న క్షేత్రస్దాయి సిబ్బంది, ఇంజనీర్స్,ఉద్యోగులు, అందరూ పాలొనగనినిరసన వ్యక్తంచేశారు. తక్షణం విద్యుత్ సంస్థల సమస్యలను ప్రైవేటీకరణ చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.




# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలనూ అభివృద్ధి చేసుకోవాలి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ సత్యనారాయణచారి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని, అదే విధంగా పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వ్యాపార ప్రముఖులు



ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరుతూ అభివృద్ధిలో ప్రైవేట్ స్కూల్‌కి దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలోనూ అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

## హెడ్ఆఫీస్‌లో మూడో డోస్ వ్యాక్సినేషన్

**కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



సింగరేణి హెడ్డాఫీస్‌లో కోవిడ్ ప్రికాషనరీ 3వ డోస్ వ్యాక్సినేషన్‌ను ఉద్యోగులందరూ వ్యాక్సిన్ వేసుకోవాలని జీఎం వెల్ఫేర్ బసవయ్య అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75వ వారాల భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా కరోనా వైరస్‌ను అరికట్టే చర్యల్లో మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు సంస్థ సీఎండీ శ్రీధర్ మార్గనిర్దేశం, సింగరేణి సీఎంవో వెంకటేశ్వరరావు ప్రత్యేక చొరవతో ప్రతీ ఒక్క ఉద్యోగునికి, కాంట్రాక్టు ఉద్యోగులకు బూస్టర్ డోస్ అందించడం జరుగుతుందన్నారు. శనివారం నాడు మొత్తం 140 మందికి మూడో డోస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, ధన్‌పాల్ శ్రీనివాస్, సీనియర్ పీవో బేతిరాజు, గట్టుస్వామి, పీఏ వరప్రసాద్, స్టాఫ్ నర్సు నజ్మా బేగం, ఉమ, సాయికృష్ణ, కెరేన్, పురందరేశ్వరిలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



వేలేరుపాడు మండలంలోని శ్రీరాంపురం, తట్కూరుగొమ్ము గ్రామాలకు కొత్తగూడెం పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద కుటుంబాల వారికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ... గోదావరి వరదల వల్ల పూర్తిగా నష్టపోయినటువంటి కుటుంబాలను తమవంతు సహాయం చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఎవరైనా ఆపదలో ఉంటే ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ, ఫౌండేషన్ సభ్యులు సంజీవ్, మోహన్, అనీల్, శివ, మోచినేని సంజయ్, కొవ్వలా క్రాంతికుమార్, ములకలపల్లి నరసింహారావు, దొంతు రమేష్, వినోద్, సంజయ్, ఉదయ్, శివ, సిద్దూ, కార్తీక్, జయంత్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ప్రజా ప్రతినిధులు

**కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లోని ఆదాపూర్ హెచ్ఐసీలో సోమవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు జిల్లా నుంచి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గౌరవ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎడవల్లి

**సుజాతనగర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



మండలంలోని రూప్లాతండాలో తీజ్ పండుగ మహోత్సవ కార్యక్రమాల్లో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. గిరిజన మహిళలతో కలిసి నీత్యాలు చేశారు. గిరిజన తండాలు వారి కట్టుబొట్టు సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ నిలుస్తుందని, ఈ పండుగ ప్రతీ ఏటా ఆషాడ మాసంలో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులురాయల శాంతయ్య, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, పల్లపు వెంకటేశ్వర్లు, మాన్‌సింగ్, దేవేందర్, శ్రీను, కుశల, రాజు, రమేష్‌లు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో భారీ వర్షం

### - పొంగి ప్రవహించిన వాగులు, వంకలు

**జూలూరుపాడు, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



జూలూరుపాడు మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. పడమటి నర్సాపురం - బేతాళపాడు గ్రామాల మధ్య ఉన్న తుమ్మలవాగు, అన్నారుపాడు, గుండ్లరేవు గ్రామాల మధ్య ఉన్న అలుగువాగు, జడల చింత - జూలూరుపాడు గ్రామాల మధ్య ఉన్న తుమ్మల వాగు పొంగి ప్రవహించాయి. దీంతో సుమారు రెండుగంటల సేపు రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడింది. సూరారం - రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించింది. మండలంలోని పలుచోట్ల కుంటలు, చెక్‌డ్యాంలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. పంట పొలాల్లో సైతం నీరు నిలిచాయి.

## వరదబాధితులకు పీవీకే ఉద్యోగుల వితరణ

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



ఇటీవల భద్రాచలం గోదావరి వరదల్లో సర్వం కోల్పోయిన వృద్ధుల, వికలాంగుల, సరస్వతి శిశు మందిర్ విద్యాలయానికి అవసరమైన నిత్యావసర వస్తువులు పీవీకే 5 ఇంక్లైన్ ఉద్యోగులు పంపిణీ చేశారు. ఏరియా జీఎం నరసింహారావు చేతుల మీదుగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని సరస్వతి శిశుమందిర్‌లో ఉన్న 40 మంది పిల్లలకు అవసరమైన వస్తు సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో పీవీకే ఏజెంట్ రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ భాస్కర్‌రావు, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, చిలక రాజయ్య, ఏఐటీయూసీ నుంచి నాగేశ్వర్‌రావు, హెచ్ఎంఎస్ నుంచి ఆసిఫ్, మహేష్, క్రాంతి, కవిరాజ్, రెహమాన్, శ్రావణ్, వినోద్‌లు పాల్గొన్నారు.

## పోడుభూమిపై రైతులకు అనుకూలంగా హైకోర్టు స్టే ఆర్డర్

**సుజాతనగర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



చిట్టిరామవరం పోడు భూమిపై రైతులకు అనుకూలంగా హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని, ఫారెస్టు, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆటంకపర్చవద్దని గుగులోత్ ధర్మా అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం నాయకత్వంలో సూజాతనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సర్వేనంబర్ 20లో పెరసపంట పైరు మొక్కలతో రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గత రెండు సంవత్సరాలుగా పోడు హక్కు పత్రాలు కోసం గిరిజన పేదలంబాడా రైతులు వివిధ రూపాలలో పోరాటాలు చేస్తున్నామని అన్నారు. వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. జీజ, చిన్న చందర్, రాంబాబు, అచ్చమ్మ, లక్ష్మి, లలిత, జ్యోతి, రాంబాయి, విజయ, లక్ష్మి, జమున తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా జోలికొస్తే ఊరుకునేది లేదు: ఎడవల్లి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**



జాతీయజెండా జోలికొస్తే ఎవరైనా సరే ఊరుకునేది లేదని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని శేషగిరినగర్ పంచాయతీలో సర్పంచ్ కిషన్ నిన్న జాతీయ జెండాకి మేక కళేబరాన్ని తగిలించి అవమాన పర్చిన విషయం తెలుసుకున్న ఎడవల్లి సంఘటనా స్థలానికి చేరుకొని సర్పంచ్ కిషన్‌ని పిలిచి మందలించారు. ఒక గౌరవ సర్పంచ్ హోదాలో ఉన్న గౌరవ మర్యాదల్ని కాపాడాల్సిన మీరు ఇలా జాతీయ జెండాను అవమనాపర్చడం సరికాదని, మరలా ఇలా పునరావృతం అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, భాగం నరేష్, ఎలుకపల్లి లక్ష్మయ్య, జీవన్, కనకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల ధర్నా

**వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ చట్టం పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్న నేపద్యంలో ప్రైవేటీకరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం విధులను బహిష్కరించి వైరా సబ్‌డిఇవిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా డిఈ క్రిష్ణ, ఏడి రామక్రిష్ణ, మధిర ఏడి సుధాకర్, ఆల్ వైరా డివిజన్ ఏఈలు, సబ్ ఇంజనీర్‌లు, 1104 యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ కర్లకంటి శ్రీనివాసరావు, సెక్రటరీ శాఖమూడి కోటేశ్వరరావు, డివిజన్ నెంబర్ 327 ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వరరావు, టిఆర్‌వికెఎస్ తరపున బి.శ్రీనివాసరావు, సిఐటియు యూనియన్ తరపున ఏ.వెంకటేశ్వర్లు, డివిజన్ ఆఫీస్ సిబ్బంది, విఆర్‌వో సిబ్బంది, బిల్ కలెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*చంద్రుగొండ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో తహసీల్దార్, ఎంపీడీవోలు సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. 8వ తేదీనుంచి జాతీయ జెండాల పంపిణీతో ప్రారంభమై ముగ్గు పోటీలు, ఆటల పోటీలు, ఫ్రీడం కప్, ఫ్రీడం రన్, మొక్కలు నాటడం, జాతీయ గీతాలాపన, రక్తదాన శిబిరాలు, సమూహిక జాతీయ గీతాలపన, వద్దులకు అనాథలకు పండ్లు, స్వీట్లు పంపిణీ, చివరి రోజున స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఎంఈవో, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

## మార్చాల్సింది ప్రొఫైల్ పిక్ కాదు, పేద ప్రజల ముఖచిత్రాన్ని

*జూలూరుపాడు, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



దేశ స్వాతంత్ర ఉద్యమంలో లేనివారు ఈ రోజు దేశభక్తి ముసుగులో వారం రోజులు పిలుపునివ్వడం జరిగిందని, దీన్ని వ్యతిరేకిస్తూ జూలూరుపాడు మండలంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వరర్యంలో జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు లిక్కి బాలరాజు మాట్లడుతూ... దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం మరింత పెరిగిందని, విద్య పేదవాళ్లకి అందె పరిస్థితి లేకుండా పోతోందని అన్నారు. నిత్యావసర ధరలు కూడా పెంచారని, దేశ ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులపై జీఎస్టీని విధించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జెమ్మి యశ్వంత్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.,

## విద్యుత్ సవరణ చట్టం 2022ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టవద్దు

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*




విద్యుత్ సవరణ చట్టం 2022 పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టవద్దని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్‌సీసీవోఈఈఈ పిలుపు మేరకు సోమవారం టీఎస్ఎన్‌పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో విధుల బహిష్కరణ, మహాధర్నా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరవధికంగా, జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు, మహిళ ఉద్యోగులు, ఆర్టిజన్లు, అన్ని రంగాల కార్మికులు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తపర్చారు. దేశవ్యాప్తంగా సుమారు 27 లక్షల మంది ఉద్యోగులు ఈ రోజు చేపట్టిన నిరసన కారణంగా విద్యుత్ సవరణ చట్టం, బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపడం జరిగింని, ఇది కేంద్ర ప్రభుత్వ మొండివైఖరిపై ఉద్యోగులందరి నైతిక విజయం ఈ విద్యుత్ సవరణ చట్టం 2022ను పూర్తిగా రద్దు చేసే వరకు ఐకాపా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోహన్‌రావు, కో చైర్మన్ రాజేష్, కన్వీనర్ జీవన్‌కుమార్, రఘురామయ్య, మహేష్, సీఐటీయూ నాయకులు వెంకటరాజు, కొలగాని రమేష్, మహిళా ప్రతినిధి శివరంజని పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ పిల్లలందరికీ దేశభక్తి గీతాలు పాడించాలి

*చంద్రుగొండ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తునన ప్రీ స్కూల్ పిల్లలందరితో దేశభక్తి గీతాలు పాడించాలని సీడీపీవో నిర్మలాజ్యోతి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. సోమవారం చంద్రుగొండ ప్రాజెక్టు కార్యాలయంలో ఆజాద్ అమృత్ మహోత్సవంలో భాగంగా 75 స్వాతంత్ర వజ్రోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వేడుకలు ఘనంగా జరగాలన్నారు. షెడ్యూల్ ప్రకారం విలేజ్ లెవల్‌లో ఉన్న ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు, మండల లెవల్‌లో సూపర్‌వైజర్లు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శకుంతల, అరుణ, టీచర్లు పాల్గొన్నారు.

## ప్రముఖ కాంట్రాక్టర్ వీరయ్య మృతికి కొత్వాల సంతాపం

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



పాల్వంచ గట్టాయిగూడెం నివాసి ప్రముఖ కాంట్రాక్టర్ యలమద్ది వీరయ్య మృతి పట్ల డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. సోమవారం వీరయ్య పెద్దకర్మ సందర్భంగా స్థానిక వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇనివాళులర్పించిన వారిలో పత్తిపాటి శ్రీను, సుధీర్, కొంపెల్లి వెంకన్న, పైడిపల్లి మనోహర్, మేదరమెట్ల శ్రీనివాస్, మధు, సురేష్, కేవీ రమణ, వీరయ్య, శివ, మేదరమెట్ల నారాయణలు పాల్గొన్నారు.

## మూడువారాల్లో తెలంగాణ నగర్ వాసులకు విద్యుత్ సదుపాయం కల్పించాలి

**- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి హైకోర్టు**

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



గత 11 సంవత్సరాలుగా పాల్వంచలోని తెలంగాణనగర్‌లో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి ఇప్పటి వరకు కరెంట్ మీటర్లు ఇవ్వకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఫిర్యాదుదారుల తరపున న్యాయవాది కరుణాకర్‌రెడ్డి రిట్ పిటీషన్ దాఖలు చేశారు. గౌరవ హైకోర్టు న్యాయమూర్తి విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసన నేతృత్వంలో రిట్ పిటీషన్‌పై ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం ఊడు వారాల్లో విద్యుత్ సదుపాయం కల్పించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పేదల విజయమేనని బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అభివర్ణించారు. తెలంగాణ నగర్ వాసులపై ఎవరు కనికరం చూడటం లేదని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, దీంతో హైకోర్టును ఆశ్రయించామని, తమవైపు న్యాయం ఉందని, చివరికి న్యాయమే గెలుస్తుందని మరోసారి రుజువైందన్నారు.




## రుణాలు సకాలంలో చెల్లించి డీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**: కొత్వాల**

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా పాల్వంచలో ముద్ర రుణాలు పంపిణీ చేశారు. సోమవారం పాల్వంచ డీసీసీబీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున రూ.6 లక్షలు అందించారు. డీసీసీబీ ద్వారా బంగారం తాకట్టు రుణాలు, విద్యా రుణాలు, తనఖా రుణాలు, స్వయం సహాయక సంఘాలకు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు, ముద్ర రుణాలు ఇస్తున్నారని, అర్హులు ధరకాస్తు చేసుకుంటే వాటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వసుమతి, వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్‌లు పాల్గొన్నారు.

## సందీప్ అంతిమయాత్రలో పాల్గొన్న అశేషజనం

**- నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*ములకలపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*





మండలంలోని పొగళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు గజ్జెల సందీప్ శనివారం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందారు. సోమవారం పొగళ్లపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. సందీప్ మృతదేహంపై సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు బల్లా సాయి, జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉపేంద్ర, ఫయాం, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ యూసుఫ్, నాయకులు రమేష్, కొర్రి భద్రం, జబ్బార్, సాయి, అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవి, తెల్ల చెన్నయ్య, ప్రజాపంథా మండల నాయకులు పోతుగంటి లక్ష్మణ్,చ సర్పంచ్ రమణ, ఎంపీటీసీ పుల్లారావు, ములకలపల్లి సర్పంచ్ భద్రం, బైటి రాజేష్, తెరాస మండల కార్యదర్శి అంజన్‌రావు, పాలకుర్తి రత్నభూషణం, రవి చిన్నారావు, గ్రామస్తులు పాలకుర్తి ప్రసాద్, శ్రీను, రాము, రాంబాబు, సీపీఐ జిల్లా నాయకులు గుండిపెన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు నాగుల్ మీరా, చాంద్‌పాషా, సాయి, వీరు నాయక్, రంజిత్, బాలకృష్ణ, బీసీ సంఘం అధ్యక్షుడు సురభి రాజేష్, గాదెగోని వెంకటేష్, గిరిజన సంఘం నాయకులు చిరుమప్ప నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా పంపిణీ చేసిన ఎస్‌బిఐ మేనేజర్ వెంకటేశ్వరరావు

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపద్యంలో వైరాలోని సోమవరం ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్ వెంకటేశ్వరరావు వైరా బ్రాంచి పరిధిలోని 25 మంది ఫిక్స్‌డు డిపాజిట్ ఖాతారులకు స్వయంగా ఇంటికెళ్లి జాతీయ జెండాను అందజేశారు. అందులో భాగంగా వైరా మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులతో పాటు మరికొంత మందికి ఎస్‌బిఐ మేనేజర్ వెంకటేశ్వరరావు జాతీయ జెండాను పంపిణీ చేశారు.

# సింగరేణి త్రివర్ణశోభితం కావాలి

**స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకోవాలి**

**సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎస్.బలరామ్, డి.సత్యనారాయణరావులు**

**సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 10వ తేదీన జాతీయ జెండాల పంపిణీ**

**ఈ నెల 13 నుంచి 15వరకు పెద్దఎత్తున కార్యక్రమాలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు08:** భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బందిని ప్రోత్సహించాలని, కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్ (ఆపరేషన్స్), ఎస్.బలరామ్(పర్సనల్, ఫైనాన్స్, పీఅండ్‌పీ), డి.సత్యనారాయణరావు (ఈఅండ్‌ఎం)లు పేర్కొన్నారు. సింగరేణిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణపై సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఉద్యోగులు, పొరుగుసేవల సిబ్బందికి జాతీయ జెండాలను అందించేందుకు వీలుగా 70వేల త్రివర్ణ పతాకాలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బందకి జాతీయ జెండాలు, జెండా కర్రలను పంపిణీ చేయాలని సంస్థ డైరెక్టర్లు ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయడానికి కృషిచేయాలన్నారు. దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతిఒక్కరి ఇళ్లపై జెండాలు ఎగరాలన్నారు. అనంతరం జీఎం(కోఆర్డినేషన్) కే.సూర్యనారాయణ మాట్లాడుతూ.. వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేసేలా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు పెట్టాలని, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని సూచించారు. ఏరియాల్లో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు జరపాలన్నారు. జాతీయ జెండాను ఎగురవేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమనిబంధనలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్గించేలా తెలుగులో కరపత్రాలు పంచిపెట్టాలని, గనులు, విభాగాల్లో విస్తృత ప్రచారం చేయడమే కాకుండా నోటీస్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ నుంచి జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం ఏ.ఆనందరావు, కొత్తగూడెం జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సీ కే.బసవయ్య, అన్ని ఏరియాల జీఎంలు వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్నారు.





## జేఈఈ మెయిన్స్‌లో గిరిజన విద్యార్థిని ప్రతిభ

**ములకలపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త :**



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2022 ఫలితాల్లో ములకలపల్లి సాంఘిక సంక్షేమ గురుల పాఠశాల, కళాశాల ఆణిముత్యం భూక్యా అపర్ణ ఆలిండియా ర్యాంకు - 25,321, కమ్యూనిటీ ర్యాంక్ 157 సాధించి తన సత్తా చాటింది. ఈ సందర్భంలో ప్రిన్సిపల్ జి.సునీత మాట్లాడుతూ. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిందని, అలాగే పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ



**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ వినీత్ సందర్శించారు. జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని సీసీ కెమేరాలను వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కుఅనుసంధానం చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అన్ని సీసీ కెమేరాలు ఉన్న ప్రాంతాలను నిత్యం పరిశీలించే విధంగా 24/7 కమాండ్ కంట్రోల్ సిబ్బంది పనిచేయాలని సూచించారు. త్వరితగతిన వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలి

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:** సమస్య పరిష్కరించాలని కోరుతు ప్రజలు ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని చెప్పారు. సంబంధిత అధికారులకు వాటిని ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## సిపిఐ జిల్లా కార్యదర్శిగా పోటు ప్రసాద్

**సహాయ కార్యదర్శిగా దండి సురేష్**





**వైరా, ఆగస్ట్08, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా దండి సురేష్ ఎన్నికయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 22వ మహాసభలు ఈ నెల5,6,7 తేదీల్లో వైరాలోని టివి.చౌదరి నగర్‌లో జరిగాయి. ఈ మహాసభల్లో నూతన కౌన్సిల్, కార్యవర్గంతో పాటు నూతన కార్యదర్శి, సహాయ కార్యర్శులను ఎన్నుకున్నారు. 77 మందితో నూతన కౌన్సిల్‌ను, 27 మందిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పోటు ప్రసాద్ ఉమ్మడి నల్గొండ జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. వవీరి నానమ్మ పోటు యర్రమ్మ సాయుధ తెలంగాణ పోరాటంలో వీరోచిత భూమిక పోషించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కారినమక సంఘం జిల్లా కార్యదర్శిగా ఏదులాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర కౌనినసల్ సభ్యునిగా కొనసాగుతున్న సురేష్ గత మూడు దఫాలుగా జిల్లా సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వీరితో పాటు కార్యవర్గ సభునయలుగా మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్‌రెడ్డి, సింగు నర్సింహారావు, యర్రా బాబు, షేక్ జానిమియా, బిజిక్లెమెంట్, మహ్మద్ సలాం, పోటు కళావతి, ఏపూరి లతాదేవి, కొండపరినత గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కర్నాటి భానుప్రసాద్, అజ్మీర రామ్మూర్తి, సిహెచ్.సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, జాగర్లమూడి రంజిత్, పగడాల మల్లేష్, దండు ఆదినారాయణ, బెజవాడ రవిబాబు, ఆహ్వానితులుగా ఏపూరి రవీంద్రబాబు, మిడికంటి వెంకటరెడ్డి, మందడపు రాణి, మేకల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో భారీ వర్షం

**మల్లయ్య కుంట చెరువుకు గండి**

**జలమయమైన రోడ్లు**

**నేలకొరిగిన వృక్షాలు**

**నీట మునిగిన పంట పొలాలు**

**దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** దమ్మపేట మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షం పడింది. ఏకధాటిగా వర్షం కురవడంతో దమ్మపేట ప్రధాన సెంటర్ రహదారిపై వరద నీరు చేరుకుంది. దీంతో ప్రధాన రోడ్డు పెద్ద తటాకాన్ని తలపించింది. ప్రధాన సెంటర్‌కు వరద నీరు చేరుకోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. స్థానిక పశువైద్యశాలలోకి వరద నీరు చేరుకోగా ప్రధాన రహదారి పక్కన ఉన్న షాదీఖానా నీట మునిగింది. పలు గృహాల్లోకి వర్షపు నీరు చేరుకుంది. మండలంలోని పట్వారిగూడెం నుండి సత్తుపల్లికి వెళ్ళే ప్రధాన రహదారిపై వర్షం ధాటికి భారీ చెట్టు రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు ప్రజలకు, వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. మార్కెట్‌యార్డ్ మీదుగా ముష్టిబండ వెళ్ళే రోడ్‌లో గల గోపా మల్లయ్యకుంట చెరువుకు భారీగా వరద నీరు చేరుకోవడంతో చెరువు గండి పడింది. దీంతో ఆయకట్టులో గల దాదాపు 40ఎకరాల పంట నీట మునిగింది. ఏకధాటిగా వర్షం పడతంతో మండల వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. చెరువులకు వరద నీరు చేరుకోవడంతో నిండుకుండలను తలపిస్తున్నాయి. ఇక మండల కేంద్రం దమ్మపేట పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఓ మోస్తరు వర్షాలు పడుతుంటేనే ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి గోదావరి ముంపు గ్రామంలా తయారైందని ప్రజలు అనుకుంటున్నారు. పలు వీధుల్లో నీరు నిలిచిపోవడం, ప్రధాన రహదారిపై నీరు నిలిచి వాహన దారులకు ఇబ్బంది పడటం, కార్యాలయాల్లోకి, దుకాణ సముదాయాల్లోకి నీరు చేరుకోవడం వీటికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా వర్షం పడుతుందంటే చాలు దమ్మపేట వాసులు భయాందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి నుండి ప్రజలు ఎప్పుడు బయట పడతారో, శాశ్వత పరిష్కారం ఏ విధంగా దొరుకుతుందో వేచి చూడాల్సిందే.








# 58వ డివిజన్ రాపర్తినగర్, బీసీ కాలనీలో పర్యటించిన మేయర్



కార్పొరేషన్ ఆగస్టు 8 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేష్ పరిధిలో గల 58వ డివిజన్, రాపర్తినగర్, బీసీ కాలనీరోడ్డు నందు ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్ల మధ్యలో ఖాళీప్రదేశాలలో నీరు వచ్చి చేరడం, డ్రైనేజీలు నిండిపోవడం వలన కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఖమ్మం నగర మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నిలిచిపోయిన నీరును సక్షన్‌మిషన్ ద్వారా నీటిని తోడే ఏర్పాటు చేయాలని, సంబందిత అధికారులను మేయర్ ఆదేశించారు. త్వరలోనే పెద్ద డ్రైన్‌ల నిర్మాణానికి ప్రణాళిక అంచనాలను, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి డ్రైనేజ్ సమస్యలు లేకుండా చేస్తానని వారన్నారు. వారితో పాటు సహాయ కమిషనర్ మల్లీశ్వరి మేయర్ వెంట ఉన్నారు.

## డాక్టర్స్ మెడికల్ అకాడమీ పాలాభిషేకం



ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా ప్రజలు ఎనో ్న సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న గవర్నమెంట్ మెడికల్ కాలేజి కలను సాకారం చేస్తూ తెలంగాణ ఖమ్మంకు మెడికల్ కళాశాలను మంజూరు చేయటాన్ని అభినందిస్తూ డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. టీఆర్ఎస్ యువజన విభాగం, డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్‌లు సోమవారం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్, రవాణాశాఖ మంత్రిమంతి పువ్వాడ అజయ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో ప్రభుత్వ మెడికల్ కాలేజి ఆమోదం తెలిపినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఖమ ్మం ప్రాంతానికి మెడికల్ కాలేజి రావటం ద్వారా మెరిట్ విద్యార్థులకు హాస్టల్ ఖర్చులు కూడా తగ్గుతాయని, తల్లిదండ్రులకు దగ్గరగా ఉండి చదువుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## జె.ఇ.ఇ.మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్ ప్రభంజనం



ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త

జె.ఇ.ఇ. మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్ విద్యార్థులు అద్భుతంగా రాణించి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు విద్యాసంస్థల యాజమాన్యం తెలియజేశారు. తమ కళాశాల నుండి ప్రస్తుత విద్యాసంవత్సరానికి గాను ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు జరిగే జె.ఇ.ఇ. మెయిన్స్ పరీక్షలకు 179 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవగా 18 మంది విద్యార్థులు 10వేల లోపు ర్యాంకులు సాధించారు. వివిధ క్యాటగిరీలలో గుర్రం ధనుంజయ్ 46వ ర్యాంకు, పేరెడ్డి అన్వితారెడ్డి 373వ ర్యాంకు, బి.ప్రీతమ్ 449, బి.లక్ష్మీవిక్రాంత్‌తేజ 691, బి.జగదీష్ 895, నామాల ఆదర్శ్ 942, పి.గిరీష్ 1275, జి.అకిరానందన్ 1622, చల్లా తనుష్‌రెడ్డి 2257, చల్లా సరయు 2736, ఎం.గణేష్ 2939, కె.సుమన్ 3636 జి.శివచరణ్ 4004, యాతం చక్రధర్‌రెడ్డి 4942, ఆవుదొడ్డి హేమంత్ 4732, జాస్తి మోక్షజ్ఞసాయి 8127, జి.సాయిరక్షిత్ 8240, జి.శ్రీకాంత్ 8240, చిట్టెంశెట్టి సాయిరాం 9448వ ర్యాంకులు సాధించినందుకు కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించి అడ్వాన్స్‌లో కూడా అత్యధిక మార్కులు సాధించాలని తెలిపారు. అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ రవిమారుత్ ప్రత్యేకంగా అభినందించారు.

## జేఈఈ మెయిన్స్‌లో రెజోనెన్స్ హవా

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2022 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి తమ ఆధిక్యాన్ని చాటారు. విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌లు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోధనానుభవం కలిగిన మేనేజ్‌మెంట్ శిక్షణే విజయానికి కారణమని తెలిపారు. ఇంటర్‌తో పాటే ఐఐటి, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణ ఇవ్వడం వలనే ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాదించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటి ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో ఆటే ఇతర విద్యార్థులకు కూడా మంచి ర్యాంకులు సాధించామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్గిత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘనవిజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను,



అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించిన విద్యార్థులు ప్రదీప్‌నాయక్ 97, బి.తేజ్‌కిరణ్ 254, కె.హరిచంద్ర 425, జి.వర్షిణి 887, యం.క్రితిన్ 935, డి.షిషిరో 975, బి.శ్రీనిత 1012, వి.సుప్రజ 1516, కె.ప్రవీణ్‌కుమార్ 1636, కె.సాహిత్య 1638, యం.రుత్విక 1741 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు సుమారు 88 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో విజయం సాధించిన త్రివేణి విద్యార్థులు



ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త

"గురు షాటోకాన్ కరాటే అకాడమీ" వారి ఆధ్వర్యంలో ఆగస్టు 7 ఆదివారం వరంగల్‌లోని జి.డబ్ల్యు.యం.సి ఇండోర్ స్టేడియంలో "7వ నేషనల్ షాటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్-2022 పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ఖమ ్మం-త్రివేణి విద్యార్థులు పాల్గొని విజయం సాధించారని త్రివేణి పాఠశాలల డైరెక్ట్ డాక్టర్ వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ పోటీలలో యన్.సంధ్య ప్రథమ-కుమితెలో, బి.కీర్తన ప్రథమ-కటాలో, బి.కార్తికేయ ద్వితీయ-కటాలో, యం.డి.ఆయేషా (ద్వితీయ -కటా), డి.నైమిష (ద్వితీయ -కటా), యం.వరుణ్‌తేజ (ద్వితీయ- కటా)లు పాల్గొని బహుమతులు గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన కరాటే వీరన్నను ప్రిన్సిపాల్ అభినందించారు. గెలుపొందిన విద్యార్థులను కృష్ణవేని -త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సి.ఆర్.ఒ. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అకాడమి ఇంఛార్జి యం.డి.ముస్తఫా, ఐఐటి ఇంఛార్జి అశోక్, కిడ్స్ ఇంఛార్జి శ్రీదేవి, క్యాంపస్ ఇంఛార్జి ఛార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జి సందీప్‌లు అభినందించారు.

## 41వ డివిజన్‌లో వచ్చిన వరదనీరును పరిశీలించిన కార్పొరేటర్



కార్పొరేషన్ , ప్రభాతవార్త : గత రెండు రోజులుగా, ముఖ్యంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి 41వ డివిజన్ చెరువుబజార్ నందు పేదలు నివసిస్తున్న 12 ఇండ్లలోనికి వర్షపు వరద నీరు వచ్చి ఇండ్లలో వాడుకునే వస్తువులు తడిసి, పడుకునే మంచాలతో సహా మునిగిపోయి ఈ కాలనీ ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న తక్షణం కార్పొరేటర్ కర్నాటి కృష్ణ స్వయంగా పరిశీలించి వెంటనే డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డివిజన్ జవాన్‌తో మున్సిపల్ కార్మికుల సహాయంతో వరదకు కొట్టుకువచ్చి వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్త, పిచ్చి చెట్లు, తూటికాడను తొలగించి వరదనీరు నిల్వకుండా చేశారు. కాగా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

## ఉపాధి కార్యాలయంలో 10న జాబ్‌మేళ

ఖమ్మంవిద్యావిభాగం , ప్రభాతవార్త : ప్రైవేట్ సెక్టార్ ఫ్లిప్‌కార్డ్‌నందు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి ఈనెల 10న ఖమ్మం జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళ నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధికల్పన శాఖాధకారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ సంస్థ హైదరాబాద్‌లో డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం ఎస్.ఎస్.సి. చదివిన పురుష అభ్యర్థులు అర్హులు. జీతం నెలకు రూ.15వేల నుండి 20వేల వరకు ఉంటుందన్నారు. మోటార్‌వెహికిల్ కూడా ఇస్తారన్నారు. కావున ఆసక్తిగల నిరుద్యోగ పురుష అభ్యర్థులు ఉపాధి కార్యాలయం నందు తగిన సర్టిఫికెట్స్‌తో ఉదయం 10గంటల నుండి నిర్వహించే ఇంటర్వ్యూకొరకు తమయొక్క పేరుని నమోదు చేసుకోవాలని కోరారు.

## జేఈఈ మెయిన్స్‌లో కృష్ణవేణి విజయకేతనం



ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త

ఐఐటీ, జేఈఈ మెయిన్సస ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సోమవారం ప్రకటించిన జాతీయ కోర్సు అయిన ఐఐటి జే.ఇ.ఇ. మెయిన్స్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు కె.అఖిల్‌సాయి 261, కె.వెంకటరమణ 355, వి.హేమంత్ 808, బి.శైలేష్ 822, శ్రీవిష్ణువరుణ్ 1093, బి.సంధ్య 1581, కె.ఆనంద్‌కుమార్ 1650, ఎ.అఖిల్ 1899, డి.విష్ణుప్రసాద్ 2156, వి.జెశ్వంత్ 2247, బి.ప్రవీణ్‌కుమార్ 2264, బి.శశికుమార్ 2283, పి.త్రినాథ్ 2377, బి.రాహుల్ 2504, జి.నరసింహ 2784 ర్యాంక్‌లు సాధించారు. జాతీయస్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రరావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# అమెరికాలో శాస్త్రవేత్తగా అశ్వాపురం విద్యార్థి

*అశ్వాపురం,ఆగష్టు08,ప్రభాతవార్త.*

అశ్వాపురంలోని గౌతమీనగర్ ఆటమిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్‌లో 10వ తరగతివరకు విద్యనభ్యసించిన అభిరామ్‌రెడ్డి అమెరికాలోని ఇంటెల్ సంస్థలో ఏడాదికి రెండుకోట్ల రూపాయల ప్యాకేజీతో రీసెర్చ్ సైంటిస్ట్‌గా ఉద్యోగం సంపాదించి మండలానికే గర్వకారణంగా నిలిచాడు. 2007వ సంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమశ్రేణిలో,గణితంలో 100కు100 మార్కులు సాధించి సీబీఎస్ఈ మెరిట్ సర్టిఫికెట్ సాధించి,నాగార్జున యూనివర్సిటిలో ఇంటర్ మీడియట్ పూర్తిచేసి,నేషనల్ ఎల్జిబిలిటి టెస్ట్‌లో ర్యాంకు సాధించి,సైన్స్ అభివృద్ధికోసం ఆనాటి



ప్రధానమంత్రి మన్‌మోహన్‌సింగ్ చొరవతో స్థాపించిన నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌తో ప్రవేశం పొంది,5 సంవత్సరాలు ఇంటెగ్రేటెడ్ ఎమ్మెస్సీ (ఫిజిక్స్)పూర్తిచేసి పాలిమర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌కు ప్రసిద్దిగాంచిన



యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ లో పీహెచ్‌డీ సాధించడమే కాక పాడెన్ అవార్డు ఫైనలిస్ట్‌లో మెటీరియల్ సైన్స్ కె ఇంజనీరింగ్‌లో పోస్ట్ డాక్టరేట్ పూర్తిచేసి ఈ సంవత్సరం ఆగష్టులో ఇంటెల్ సంస్థలో ఉద్యోగం సంపాందించాడు. ఈ అభిరామ్‌రెడ్డిని ఏఈసీఎస్ పాఠశాల సిబ్బంది,గౌతమీనగర్ వాసులు అభినందించారు.

# ప్రజారోగ్యం నాయకులకు,అధికారులకు పట్టదా..

## -కంపుకొడుతున్న సైడ్ డ్రైనేజీలు...-ఫొటోలకు ఫోజులు తప్ప చేసింది శూన్యం

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త*

మణుగూరు మున్సిపాలిటీ రోజురోజుకు పట్టణ విస్తీర్ణం పెరుగుతోంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. మణుగూరు పట్టణ ప్రగతిలో భాగంగా అధికారులు రూ.33 లక్షల వ్యయంతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టి కొన్ని చోట్ల సైడ్‌కాలువ పనులు పూర్తి చేయకపోవడంతో నీరు నిల్వ ఉండటమే





కాకుండా నివాసాలలోని సెప్టిక్ ట్యాంక్ నీరు అ డ్రైనేజీల ద్వారా బయటకు రావడంతో వ్యాపారస్తులు,స్థానిక ప్రజలు నిత్యం తీవ్ర దుర్గంధం,దుర్వాసనల నడుమ ముక్కు మూసుకుని శ్వాస బిగపట్టి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ప్రభాతవార్తకు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల్లో



ఫైల్ ఫోటో

మురుగు నీరు చెత్తా చెదారం పేరుకుపోయి నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని,దీంతో సీజనల్ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని జనం భయపడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దుర్గంధం భరించలేక నరకం అనుభవిస్తున్నామని వాపోయారు. ఇంత జరుగుతున్న ప్రజాప్రతినిధులకు, మున్సిపాలిటీ అధికారులకు, చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మణుగూరు సిఎస్‌పి కాటా,సివిల్ ఆఫీస్ ప్రాంతాల్లో సింగరేణి ఓబి గుట్టల నుంచి వచ్చే వరద నీరు ఇళ్లను,దుకాణాలను ముంచుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టించుకోవడం లేదని వరదలు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులు,మున్సిపాలిటీ అధికారులు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్పా.. పారిశుధ్యం పనులు కనీసం నేటికి మున్సిపాలిటి అధికారులు బ్లీచింగ్ కూడా వేసే దిక్కులేదని దోమల నడుమ చిన్నారులతో ఇళ్లలో దుర్భర జీవనం



గడుపుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున్న తక్షణమే ప్రజాప్రతినిధులు,సంబంధిత అదికారులు పట్టణ పారిశుద్ధ్యతపై యుద్ధ ప్రాతపదికన సమస్యల పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# విద్యుత్ సంస్కరణ బిల్లుకు నిరసనగా జేఏసీ ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు08:*

కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్ సంస్కరణ బిల్లును నిరశిస్తూ టీఎస్‌పీఈ, టీఈఈ జేఏసీల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) వద్ద మహాధర్నా నిర్వహించారు. సుమారు 1000మంది ఉద్యోగులు విధులు బహిష్కరించి నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ మహాధర్నాలో భాగంగా ఉద్యోగులు బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్రప్రభుత్వానికి, విద్యుత్ సంస్కరణబిల్లుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ఆందోళనను ఉద్దేశించి టీఎస్‌పీఈ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, టీఈఈ నాయకులు చందులు మాట్లాడుతూ..



కేంద్రప్రభుత్వం పార్లమెంటులో విద్యుత్ సంస్కరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టంచేయాలని చూస్తుందన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవశపెడితే ఉపసంహరించుకునే వరకు బలమైన ఉద్యమాన్నిఉధృతంగా నిర్వహిస్తామన్నారు. బిల్లు చట్టంగా రూపొందితే విద్యుత్ సంస్థలను ప్రైవేటీ కరిస్తారన్నారు. క్రాప్ సబ్సీడీలు ఎత్తివేయడం ద్వారా ఇప్పటివరకు పేద, మధ్యతరగతి ప్రజలకు, రైతులకు ఇస్తున్న రాయితీలు ఉండవన్నారు. అనంతరం బీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ బి.బిచ్చన్నకు జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఎస్ఈలు, డీఈలు పలువురు అధికారులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈ చైర్మన్ వి.ప్రసాద్, కోకన్వీనర్ రాజబాబు, పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవిప్రసాద్, ఏఈ అసోసియేషన్ నాయకులు నరేష్, బీసీ అసోసియేషన్ నాయకులు శ్రావణ్, కార్మికసంఘం 1104 అధ్యక్షులు హేమ్లానాయక్, కార్మికసంఘం 327 అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, టీఆర్‌వీకేఎస్ అధ్యక్షులు సాదిక్, ఏఐటీయూసీ అధ్యక్షులు ఆర్.మురళీ, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు08:*

ఏరియాలో నూతనంగా సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భవించింది. హక్కుల సాధనే లక్ష్యంగా సింగరేణి బీసీ ఉద్యోగులు వెల్ఫేర్ అసోసియేషన్‌ను కొత్తగా ఏర్పాటుచేసుకున్నారు. ఈ సమావేశంలో సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సింగరేణి స్థాయి అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.హరిప్రసాద్‌లు మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం ద్వారా సంక్రమించిన బీసీహక్కుల సాధనకు బీసీ సింగరేణి ఉద్యోగులందరూ ఐక్యమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే రాజ్యాంగస్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్దతిలో ఆందోళనలకు కూడా సిద్ధం కావాలన్నారు. అనంతరం మణుగూరు ఏరియా బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తొలుత ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిసి అసోసియేషన్ కార్యకలాపాలకు, కార్యాలయం ఏర్పాటుకోసం పీవీకాలనీలో క్వార్టర్ కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.





## మానవీయ వృద్ధాశ్రమానికి బియ్యం,నగదు వితరణ

*అశ్వాపురం, ఆగష్టు08,ప్రభాతవార్త.*



అశ్వాపురంలోని ప్రముఖ వ్యాపారి కందుల వెంకటేశ్వరరావు తల్లి నాగరత్నమ్మ ప్రధమ వర్దంతి సందర్భంగా సోమవారం సీతారామ పురంలోని మానవీయ వృద్దాశ్రమంలోని వృద్దులకు క్వింటా బియ్యం, 5వేల రూపాయల నగదును ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్దులకు పాలు,పండ్లు,రొట్టెలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ మాజీ మండల అధ్యక్షులు కందుల కృష్ణార్జునరావు,ఆశ్రమం ఉపాధ్యక్షుడు దైదా నారాయణరెడ్డి,ప్రధాన కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## చదువుల తల్లి శ్రీవల్లికి ఆర్థికసాయం



*అశ్వాపురం,ఆగష్టు08,ప్రభాతవార్త.*

చింతిర్యాల పంచాయితీలోని కట్టంవారిగూడెంకు చెందిన కట్టం శ్రీవల్లి నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్‌లో ఎస్టీ కేటగిరిలో 23వ ర్యాంకు,ఓపెన్ కేటగిరిలో 1231వ ర్యాంకు సాధించి,భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్‌లో సీటు సాధించినందుకు,ఆమె ప్రతిభను గుర్తించిన అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్దులు సోమవారం 10వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వరరావు,కొర్లకుంట రాంబాబు,ఓరుగంటి రమేష్‌బాబు,మల్లాది శ్రీనివాసరావు,పాలడుగు పుల్లయ్య,నర్రా శ్రీనివాసరావు,బెజ్జంకి గోవిందమ్మ,జక్కంపూడి కోటేశ్వరి పాల్గొన్నారు.

## స్నేహితుల జ్ఞాపకార్థం అన్నదానం



*మణుగూరు క్రైమ్,ఆగస్టు 08 ప్రభాతవార్త*

మణుగూరు శ్రీ వాణినికేతన్ 1997-98 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కలిసి చదువుకున్న తమ చిన్ననాటి ముగ్గురు స్నేహితులు దురదృష్టవశాత్తు తిరిగిరాని లోకాలకు చేరుకోగా మిత్రుల జ్ఞాపకార్థం స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల బృంధం అమూల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్,కుమార్,స్వామి మధులు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సింగరేణి జీఎంను కలిసిన బ్రహ్మకుమారీస్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు08:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్‌ను సోమవారం బ్రహ్మకుమారీస్ సభ్యులు కలిసి రాఖీపౌర్ణమి సందర్భంగా పరమాత్మరక్షణ రాఖీని అందజేశారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులకు ఎల్లవేళలా పరమాత్ముని కృపాకటాక్షాలు లభించాలని, సకలజనులు సహృదయంతో సమానత్వంతో సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఉత్పత్తి ప్రోత్సాహకాలు అందజేత

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఓపెన్ కాస్ట్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి కంటే 125 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గాను ఉద్యోగులకు ఏరియా జనలర్ మేనేజర్ ఎం.షాలేమురాజు సోమవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జేకే-5 ఓసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మట్లాడుతూ జేకే-5 ఓపెన్ కాస్ట్ ఉద్యోగులు కరోనా కష్టాలను ఎదుర్కొని 125 శాతంతో బొగ్గు



ఉత్పత్తి చేసి ఇల్లెందు ఏరియాను ప్రథమ స్థానంలో నిలుపడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అందుకు గాను గుర్తింపు సంఘం అభ్యర్థన మేరకు ప్రతి ఉద్యోగికి ఒక బహుమతి ఇవ్వాలని నిర్ణయంలో భాగంగా ఈ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్పూర్తితో ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని జీఎం కోరారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి గుర్రం శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పిట్ కార్యదర్శి సంజీవరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల యాజమాన్యం వ్యవహరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాల పెంచాలని సమస్యలపై కాంట్రాక్టు కార్మికుల సంఘాల ఐకాస నాయకులు ఇచ్చిన సమ్మె నోటీసులు యాజమాన్యం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఫిబ్రవరి 09న ఇచ్చిన



హామీలను నెరవేర్చకపోవడం యాజమాన్య వైఖరి అర్థమవుతుందని అన్నారు. సోమవారం లేబర్ కమిషనర్ ఎదుట చర్చలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఈ చర్చలకు యాజమాన్యం గైర్హాజరుపట్ల వారు తీవ్రంగా ఖండించారు. యాజమాన్యంకు పలుమార్లు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సమ్మె నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సమస్యలను పరిష్కరిస్తామంటూ తాత్సారం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జేఏసీ ఇచ్చిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయంపై డిప్యూటీ ఛీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులుకు, సీఎండీవో పేసీలో, జీఎం పర్సనల్ ఆనందరావుకు సమ్మె నోటీసును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గుత్తుల సత్యనారాయణ, బి.మధు, ఏ కృష్ణయ్య, ఇనుపనూరి నాగేశ్వర్‌రావు, జి.రేమేశ్, వై.ఆంజనేయులు, మధుసూధన్, రవిందర్‌రెడ్డి, మంగాలాల్, బ్రహ్మానందం, ఉపేందర్, రాసుద్దీన్, యాకూబ్‌షావలి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొందాం.

కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వతంత్ర్య స్ఫూర్తిని నింపుదామని కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పిలుపునిచ్చారు.



వజ్రోత్సవ వేడుకల విజయవంతం కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని బృహత్ పల్లె ప్రగతి వనం కు నేమ్ బోర్డును ఏర్పాటు చేసేందుకు

దిమ్మెను నిర్మించారు. అదే విధంగా పల్లె ప్రకృతి వనం వద్ద కూడా నేమ్ బోర్డు కోసం కూడా దిమ్మను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన హతిరామ్

కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హతిరామ్‌నాయక్ కామేపల్లి మండలం నెమలిపురి తండాలో ఉపాధ్యాయులు సపావట్ హరిదాసు, జుంకిలాల్ నాయనమ్మ సాలి దశదిన కార్యక్రమంలో సోమవారం హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జర్పల రామారావు, బీజేపీ అటవీ భూముల సంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, తేజవత్ శంభునాయక్, సపావట్ నందులాల్, దేవల, బుచ్చ, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గవాగు

**కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో సోమవారం కూడా భారీ వర్షం కురిసింది. వరద నీరు భారీగా వచ్చి చేరడంతో



పొన్నెకల్లు బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వరద నీరు ప్రధాన రహదారిపైకి భారీగా చేరి ప్రవహిస్తుండటంతో కొత్త లింగాల, డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్ళింపు మార్గంలో ప్రయాణాలు సాగాయి. దీంతో ప్రయాణీకులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అదే విధంగా వంతెనపై ప్రవహిస్తున్న వరద నీటిని అధికారులు పరిశీలించి ప్రయాణీకులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. వాగును చూసేందుకు ఎవ్వరు రావద్దని కోరారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఈ నెల 9న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఎజీఎస్) జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో ముమ్మరంగాప్రచారం నిర్వహించి ఆదివాసీలను చైతన్య పరిచారు. వేడుకల విజయవంతం ద్వారా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెలంగాణ సర్కార్‌కు కనువిప్పు కలిగించాలని కోరారు. అడవిని రక్షించుకుందామని... ఆదివాసీలను కాపాడుకుందామన్నారు. వేడుకలను పురస్కరించుకొని పతాకాలను ఆవిష్కరించాలని కోరారు. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. చట్టాలను పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు, సంఘ శ్రేణులు, బాధ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ

కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:




బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లిలో సోమవారం భారీ కేక్ కట్ చేసి బహుజనులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర పార్టీ రథసారధి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పిలో చేరి ఏడాది కాలం పూర్తి కావడాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు చిలుముల శ్రీనివాసరావు, ఇల్లందు నియోజవకర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మానుకొండ ఆనందరావు సారథ్యంలో ఘనంగా కేక్ కట్ చేసి ఆనందోత్సవంతో స్వీట్లు పంపిణీచేశారు. ఏడాది కాలంలోనే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ క్రమక్రమంగా మరింతగా బలోపేతం అవుతుందన్నారు .రానున్న రోజులు బహుజనులవే అన్నారు. బహుజన రాజ్యంలోనే ప్రజలు అత్యుత్తమ జీవనం సాగిస్తారని అన్నారు. ఈ నెల 14న ఇల్లందులో నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ నేతృత్వంలో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల అవగాహన సదస్సు విజయవంతం కోరుతూ ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహించారు. అందుకు సంబంధించిన ప్రచార పోస్టర్‌లను ఆవిష్కరించారు.




## హైదరాబాద్‌లోని వజ్రోత్సవాలకు హాజరైన ఛైర్మన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో నిర్వహించిన 75వ వజ్రోత్సవ వేడుకల ప్రారంభానికి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వజ్రోత్సవ వేడుకల నిర్వహణకు సంబందించి విషయాలను కూలంకుశంగా వివరించారన్నారు. ప్రతి ఒక్కరూ 75 వసంతాల స్వాతంత్ర్య వేడుకలను ప్రతి భారతీయుడు జరుపుకోవాలని ఎంతో మంది మహనీయుల త్యాగఫలితంతో స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ల అవుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను అందరిదిగా భావించి పరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లెందు పురపాలకంలో సైతం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే 8 నుంచి 22వరకు నిర్వహించే కార్యక్రమాలను సైతం ఇప్పటికే పుర ప్రజలకు వివరించినట్లు తెలిపారు.

## క్రమబద్ధీకరణ గడువును అక్టోబర్ వరకు పెంచాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పురపాలకం పరిధిలో జీవో నెం.76 ప్రకారం క్రమబద్ధీకరణ చేస్తున్న గృహాలకు అక్టోబర్ వరకు సమయాన్ని పెంచాలని సిపిఎం కార్యదర్శి అబ్దుల్ నభి, సీనియర్ నాయకులు దేవులపల్లి యాకయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఇల్లెందు తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇల్లెందు ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలకే ఈ క్రమబద్ధీకరణ చేస్తున్నారని ఇల్లెందు పట్టణంలోని సత్యనారాయణపురం, స్టేషన్‌బస్తీ, సివిల్‌లైన్, కొత్తబస్టాండ్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, 24 ఏరియా ప్రాంతాలను సైతం క్రమబద్ధీకరణ చేయాలని పేర్కొన్నారు. అంతే కాకుండా 2014 ముందే కాకుండా 2021 వరకు క్రమబద్ధీకరణను వర్తింప చేయాలని అన్నారు. అంతే కాకుండా ఇంతకు ముందు డీడీలు కట్టి ఉన్న వారికి ప్రస్తుతం దరఖాస్తు చేసుకునే వారికి మినహాయింపు ఇవ్వాలన్నారు. పట్టణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళూరి కృష్ణ, ఆలేటి కిరణ్, వజ్జా సురేశ్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో ముందుకు సాగుదాం




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారద దేశంలో భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఎం ఆవాజ్ జిల్లా కార్యదర్శి నభి పిలపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభుత్వంను పారదోలి షెడ్యూల్డ్, ఫెడరల్ వ్యవస్థలను కాపాడుకుందామన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ హస్తాల నుంచి భారత దేశాన్ని ఏవిధంగా కాపాడుకున్నామో అలాగే 75వ వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ పోరాటాలకు సిద్దమవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, ఫాతిమా, రాజేశ్వర్‌రావు, సాంబయ్య, పుష్ప, శ్రీను, సరిత తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

### ఈ నెల 22 వరకు ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం

*దమ్మపేట రూరల్,ఆగష్టు8 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ఈ నెల 8వ తేదీనుండి,22 వతేదీ వరకు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని మండలంలోని వివిధ శాఖల అధికారులతో తహశీల్దార్ స్వామి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులనుండి, మండల అధికారుల వరకు ప్రతతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ విషయమై జిల్లా కలక్టర్ అనుదీప్ ప్రతతి రోజు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నారని, చాలా పకడ్బందీగా వజ్రోత్సవాలను జరుపుకోవాలని సూచించారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలైన సందర్బంగా ప్రతి ఇంటా జాతీయజెండా ఎగురవేయాలని, జాతి సమైఖ్యతను చాటాలని కోరారు. అదేవిదంగా మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రావు, పశువైధ్యాధికారి మన్యం రమేష్‌బాబు, యంపివో పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ భరతజాతి అభ్యున్నతికోసం శ్రమించిన స్వాతంత్ర్య



సమరయోధుల గాధలను, చరిత్రలను సాంస్కృతిక కళారంగాల రూపంలో ప్రదర్శనలు ఇవ్వాలని తెలిపారు. ప్రతి పంచాయితీలో సంబందిత పంచాయితీ అధికారులు, సిబ్బంది ద్వారా జాతీయజెండాలను ఇంటింటికి పంపిణీ చేయడం, వారినుండి సంతకాలనుసేకరించడం తప్పనిసరిగ్గా చేయాలని, ఇందుకు ఆశాలు, గ్రామదీపికలు, అంగన్‌వాడీలు సహాయకులుగా ఉంటారని తెలిపారు. రోజుల వారీగా గ్రామస్థాయి సిబ్బందికి ప్రణాళికను విడుదల చేశారు.

9వతేదీన ప్రతి ఇంటికి జాతీయజెండాల పంపిణీ, 10 వతేదీన గ్రామాలలో మొక్కలు నాటడం, ఫ్రీడం పార్క్ ఏర్పాటు, 11 వతేదీన స్వాతంత్ర్య టూకే రన్ , 12 న స్వాతంత్ర్య సమరయోధుల జీవితగాథలు,చరిత్రలు,స్ఫూర్తి గాధలు ప్రచారం,13న వజ్రోత్సవ ర్యాలీ,14న ప్రత్యేకసాంస్కృతిక కార్యక్రమాలు,15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు,16న సామూహిక జాతీయ గీతాలాపన,17న నియోజకవర్గ స్థాయిలో రక్తదాన శిబిరాలు,18న ఫ్రీడం కప్ పోటీల నిర్వహణ, 19న దవాఖానాలు, వృద్దాశ్రమాలు,అనాధశ్రమాల్లో పండ్లు,స్వీట్లు పంపిణీ,20,న ముగ్గుల పోటీలు, 21న పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్ధులచే ప్రత్యేక సమావేశాలు,22 న వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరపనున్నట్లు తెలిపారు. 75 ఏళ్ళు పూర్తయిన సందర్బంగా ఫ్రీడం పార్క్ కార్యక్రమంలో బాగంగా 75 ఆకారంలో మొక్కలు నాటాలని యంపిడివో ప్రత్యేకంగా కోరారు. అందుకు గాను మండలంలోని పెద్దగొల్లగూడెం పార్క్, దమ్మపేట టిటిడబ్ల్యుఆర్‌యస్ కళాశాల ప్రాంగణం, పార్కలగండి ఆశ్రమపాఠశాలలను ఎంపిక చేసి అక్కడ 75 వచ్చేలా మొక్కలు నాటడానికి సర్వంసిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఐకెపి మండల అధికారి నాగేశ్వరరావు, యంఇవో కీసరి లక్ష్మీ, ఆర్‌డబ్ల్యుయస్ అధికారి కృష్ణసాగర్,సిడిపివో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

పాఠశాల విద్యార్థుల్లో వారితో పాటు విద్యార్ధుల తల్లిదండ్రుల్లో దేశభక్తిని పెంపొందించేలా కార్యాచరణలో రూపొందించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తహశీల్దార్ చల్లా ప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను ముఖ్యంగా వ్యాసరచన, చిత్రలేఖనం, పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించడం, వాటిల్లో కీలకంగా దేశభక్తిని పెంపొందించే ప్రధాన ఉద్దేశ్యాన్ని



ప్రదర్శింపచేయాలని ఉపాధ్యాయులను కోరారు. అదే విధంగా 13వ తేదీన, 16వ తేదీన చేపట్టాల్సిన ర్యాలీలు, సామూహిక జాతీయ గీతాలాపాన కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడంతో పాటు ప్రజలు ఎక్కువ స్థాయిలో పాల్గొనేలా ఆయా ఆవాస ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యపర్చాలని అన్నారు. వీటితో పాటు జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారందరిని చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలుర పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ నర్సింహారావు, పుల్లయ్య, ఫణికుమార్‌రెడ్డి, అమృతకుమారి, తాటి శ్రీనివాసరావు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు-నేలకొరిగిన వృక్షాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

వాయుగుండం ప్రభావంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. ఈ క్రమంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా పంట పొలాల్లోకి వరద నీరు చేరుకుంది. ఈదురు గాలుల ధాటికి మండలంలోని నారంవారిగూడెం సమీపంలోని రామచంద్రాపురం వద్ద జాతీయ రహదారిపై



భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పలువురు వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పేటమాలపల్లి గ్రామంలో ఓ వేప చెట్టు విద్యుత్ తీగలపై పడటంతో రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లు



నేలకు ఒరిగాయి. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## విఆర్ఎలకు గ్రామస్తుల మద్దతు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

పే స్కేల్ అమలుకై గత 15 రోజులుగా విఆర్‌ఎలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు మద్దతు తెలపడం జరిగింది.తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని తిరుమలకుంట, మల్లాయిగూడెం, దిబ్బగూడెం, పండువారి గూడెం, తాటినాగులగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు సందర్శించారు. విఆర్‌ఎలు చేస్తున్న డిమాండ్‌లు న్యాయబద్ధమైనవి అని కెసిఆర్ గతంలో వీరికి ఇచ్చిన హామీలు అమలు చేసి డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త



## ఆదివాసీ దినోత్సవానికి ముస్తాబౌతున్న గ్రామాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

నేడు నిర్వహించబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి గాను మండలంలోని పలు ఆదివాసీ నాయకపోడు గూడాలు ముస్తాబౌతున్నాయి. ఆదివాసీ నాయకపోడు గూడాలలో జెండా ఎగురవేయాలని సేవా సంఘం నిర్ణయం మేరు మండల వ్యాప్తంగా నాయకపోడులు దిమ్మలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకపోడు సేవా సంఘం మండల అధ్యక్షుడు నారం సీతారాంసింగ్ మాట్లాడుతూ 9వ తేదీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని జమ్మిగూడెం, నారంవారిగూడెం, మల్లాయిగూడెం, పాపిడిగూడెం, వేదాంతపురం, నల్లబాడు, పాత గంగారం, కొత్త గంగారం, వాగొడ్డుగూడెం, నారాయణపురం, పాకలగూడెం, మామిళ్ళవారిగూడెం, కేశప్పగూడెం, భీమునిగూడెం, కొత్త నారంవారిగూడెం గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రమైన అశ్వారావుపేట ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాల్లో ఆదివాసీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఫొటో:0601 ప్రజా ప్రతినిధులు

## వజ్రోత్సవ వేడుకులకు వెళ్ళిన ప్రజాప్రతినిధులు

*దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుండి పలువురు ప్రజాప్రతినిధులు బయలు దేరి వెళ్ళడం జరిగింది. వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు హైద్రాబాద్ మాదాపూర్ హెచ్ఐసిలో ముఖ్యమంత్రి కెసిఆర్ వజ్రోత్సవ వేడుకలను ప్రారంభించనున్న నేపధ్యంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావుల ఆధ్వర్యంలో ఎంపిపిలు, జెడ్పీటిసిలు వెళ్ళడం జరిగింది.

## పంచాయతీ రాజ్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



*దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పంచాయతీ రాజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి విషయాలపై పంచాయతీ రాజ్ డిఇలు వేణుగోపాలరావు, సత్యనారాయణ మరియు జెఇ శ్రీధర్‌లతో చర్చించారు. ముఖ్యంగా దమ్మపేటలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని అన్నారు. ఇందుకు గాను డ్రైనేజీల ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

## అతివృష్టి అనావృష్టితో రైతన్న కుదేలు

*తిరుమలాయపాలెం ఆగస్టు 8 ప్రభాతవార్త*

రైతులపై వరుణదేవుడు కన్నెర్ర చేశాడు. ఈ సంవత్సరం మొదట ఖరీఫ్ సీజన్లో వర్షాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఒక నెల ఆలస్యంగా పంటలను సాగు చేయగా ప్రస్తుతం వరుణదేవుడు సుమారు నెల రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అతివృష్టితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా భారీవర్షాలు కురవడంతో మండల పరిధిలోని చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని పలు ప్రధాన రహదారిలో వాగులు రహదారిపై వర్షపునీరు ప్రవహించటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

# పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-ఎండివోకు వర్కర్ల సంఘం వినతి**

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండలంలోని వివిద గ్రామ పంచాయతీలలో వర్కర్లుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ పంచాయతీ వర్కర్ల సంఘ నేతలు ఎంపిడివో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతన చట్టం ప్రకారం 18వేల నుండి 23వేల రూపాయల వరకు వేతనం చెల్లించాలని జివో నెం 60ను అమలుచేయాలన్నారు. పంచాయతీలలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జివో నెంబర్ 51ను సవరించాలని కోరారు. 2022 జనాభాను పరిగణనకు తీసుకుని పంచాయతీలలో సిబ్బంది నియమించాలన్నారు. ప్రమాద భీమా, పది లక్షల ఎక్స్‌గ్రేషియా మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాలని డిమాండ్ చేసారు గ్రామాల్లో 8 గంటల పనిదినాలను అమలుచేయాలని ఆదివారం, పండుగ రోజుల్లో సిబ్బందికి సెలవులివ్వాలని డిమాండ్ చేసారు అదేవిధంగా సిబ్బందికి యూనిఫాం, టార్చ్ సైకిల్, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో యాదగిరి, లచ్చయ్య, శ్రీను, రాంబాబు, మంగీలాల్, పద్మ,హరిదాసు, కొమరయ్య, ఎ శ్రీను, బి రమేష్ పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో పది నిముషాల వ్యవధిలోనే రెండు డెలివరీలు

**-ఎఎన్ఎంకు అభినందన**

**-సిబ్బంది కొరతతో ఇక్కట్లు**

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అరుదైన సంఘటన నెలకొంది. వివిధ గ్రామాల నుండి పిహెచ్‌సికి ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు పది నిముషాల వ్యవధిలోనే ఎఎన్ఎం పుష్ప సమయస్ఫూర్తితో రెండు డెలివరీలు చేసారు. మండల పరిధిలోని కొమ్ముగూడెంకు చెందిన కొట్టెం శ్రీలత, పురిటినొప్పులు రావటంతో ఆదివారం రాత్రి సమయంలో పిహెచ్‌సికి వచ్చారు. ఆ సమయంలో డ్యూటీ చేస్తున్న ఎఎన్ఎం పుష్ప ప్రాథమిక పరీక్ష నిర్వహించి తగు వైద్యం చేసారు ఈ క్రమంలోనే తెల్లవారుఝామున కొత్తకమలాపురంకు చెందిన ఎడారి స్నేహ పురిటినొప్పులతో వచ్చారు వీరిలో శ్రీలతది మొదటి కాన్పు కాగా, స్నేహ రెండో కాన్పు డెలవరీకి వచ్చారు ఈ క్రమంలో ఒకే సారి ఇద్దరికి పురిటినొప్పులు తీవ్రతరం కావటంతో ఒకరిని ఆపరేషన్ థియేటర్‌లో, మరొకరిని ఇన్‌వార్డు బెడ్ మీద ఉంచి ఎఎన్ఎం పరీక్షించారు. 7.52 ఒకరు, మరోకరు 8.15 గంటలకు ప్రసవించారు. ఎఎన్ఎం సమయస్ఫూర్తి పట్ల మండల వైద్యాధికారి యాసా హనుమంతరావు అభినందించారు

**పిహెచ్‌సిలో సిబ్బంది కొరత**

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు నిత్యం వైద్యసేవలు సమకూర్చే పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది మండలం మొత్తానికి ఒకే పిహెచ్‌సి ఉండటం 41 పంచాయతీలకు ఇబ్బందికరంగా మారింది. ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సులు, మహిళా వైద్యురాలు లేకపోవడంతో ఏజెన్సీ మహిళలకు పూర్తి సేవలు అందటం లేదని విమర్శలు వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలలో మరోక పిహెచ్‌సి ఏర్పాటుచేయడంతోపాటు వైద్య సిబ్బందిని నియమిస్తే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందే అవకాశం ఉంది.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని రక్షించుకోవాలి

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలు చైతన్యం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. క్విట్ ఇండియా డే సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు పిలుపు మేరకు వైరా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కార్పొరేట్ సంస్థల నుంచి రక్షించుకోవడానికి కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని అన్నారు. విద్యుత్ సవవరణ బిల్లు వ్యవసాయానికి షాక్ ఇస్తుందని, కరెంటు సరఫరా లైన్స్ ప్రైవేటు సంస్థలు చేతులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశ సంపద తన్నుకుపోతే నేటి స్వదేశీ పాలనలో వంద కార్పొరేట్ కంపెనీలు దేశ సంపద లూటి చేస్తున్నాయని అన్నారు. గాంధి నాయకత్వంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్య్రం కోసం పోరాటం చేస్తే గాంధిని చంపిన గాడ్సే వారసులు చేతిలో దేశం నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, సిఐటియు పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నర్సింహారావు, రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, నాయకులు గొల్లపూడి ప్రకాశరావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, పారుపల్లి శ్రీనాథ్, సంక్రాంతి పురుషోత్తం, పల్లెబోయిన కృష్ణ, వెంపటి రాజా, కామినేని రవి, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, పాపగంటి రాంబాబు, కంచర్ల శ్రీనివాస్, దేవభక్తిని నర్సింహారావు, నూకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉద్యోగులతో కమీషనర్ వెంకటపతిరాజు సమీక్ష సమావేశం

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విఆర్‌వోలను పలు శాఖల్లో నియమించిన నేపధ్యంలో వైరా మున్సిపాలిటీకి వచ్చిన పది మంది నూతన ఉద్యోగులతో సోమవారం వైరా మున్సిపల్ కమీషనర్ వెంకటపతిరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో విధి నిర్వహణ పట్ల కమీషనర్ వెంకటపతిరాజు వారికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలని వెంకటపతిరాజు వారికి తెలిపారు.

## బిజెపిని బూత్ లెవెల్‌లో బలం ఉంచాలి

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ భారత జనతా పార్టీని 2023లో అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ సంస్థాగతంగా నిర్మించడం కోసం బిజెవైఎం ఖమ్మం జిల్లా ఇంచార్జి కట్రావత్ మోహన్‌నాయక్ విస్తృతంగా పర్యటిస్తూ అన్ని మోర్చాల కమిటీలు, బూత్ కమిటీలు పూర్తి చేస్తూ పార్టీని బూత్ లెవెల్‌లో బలంగా ఉంచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల12 కల్లా ప్రతి బూత్‌లో బూత్ కమిటీని పూర్తి చేసి బిజెపి జెండా ఎగిరేసే దిశగా బూత్ కమిటీలనువైరా పట్టణ ప్రధాన కార్యదర్శి పాపగంటి నరేష్, బిజెవైఎం వైరా పట్టణ అధ్యక్షులు, 161,162,163,169,170 బూత్‌ల శక్తి కేంద్ర ఇంచార్జి పిల్లి వెంకటసతీష్ బూత్ అధ్యక్షులను కలిసి కమిటీలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ గిరిజన మోర్చా అధ్యక్షులు వాంకుడోతు శ్రీనునాయక్, 163 బూత్ అధ్యక్షులు వెంకటేష్, 169 బూత్ అధ్యక్షులు ఒర్సు శ్రీనివాస్, 170 బూత్ అధ్యక్షులు ఉమేష్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చేయూత

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



నిరుపేద కుటుంబాలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థికంగా ఎంతో చేయూతనిస్తుందని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం మాదారం పంచాయతీకి చెందిన ఇరువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు. మాదారంకు చెందిన కావేటి నాగేశ్వరరావుకు 19500, రాయల వెంకమ్మ 32500 రూపాయల చెక్కును అందజేసారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా ఇబ్బందిపడకుండా సిఎంఆర్ఎఫ్ ఎంతో సహకరిస్తుందన్నారు ఆసుపత్రులలో వైద్యంచేసిన తరువాత సంబంధిత బిల్లులను దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు.

## IIన ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్షలు

*కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త*

కారేపల్లిలో గల ఆదర్శ పాఠశాలలో 9,10 తరగతులలో ఏర్పడ్డ ఖాళీలను బర్తీ చేసేందుకు ఈనెల 11న ఉదయం 10.30 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ ఎండి అక్తర్ తెలిపారు. 9వ తరగతి పరీక్ష అభ్యర్థులకు 8వ తరగతి సిలబస్, 10వ తరగతి అబ్యర్థులకు 9వ తరగతి సిలబస్‌లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మండలం అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## కళాకారులకు అవకాశాలు కల్పించాలి

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*



కళాకారులకు ప్రభుత్వపరంగా అవకాశాలు కల్పించాలని కోరుతూ సోమవారం గోవిందు సాంస్కృతిక సేవా సంస్థ వైరా మండలం వారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్నేహలతకు ఆ సంఘ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా తాము జానపద కళారూపాలు, కోలాటం, డప్పు, కీబోర్డు, తబలా తదితర అంశాల్లో ప్రదర్శనలు ఇస్తున్నామని తెలిపారు. తాము ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వపరంగా ఉన్న కళారూపాల ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలని అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు, మోదుగు గోవిందు, కార్యదర్శి వడిగ రాజకుమార్, ఉపాధ్యక్షులు వడ్లకొండ జానకి, సహాయ కార్యదర్శి కాల ఇందుజైన్, కొమ్ము నాగార్జునరావు, ఏలూరు అనిత, షేక్ హిమాం సాహెబ్, నాళ్ళ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రను జయప్రదం చేయండి

*వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త:*



75వ స్వాతంత్య్ర భారత వజ్రోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో నేటి నుండి ఈ నెల15వ తారీఖు వరకు సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఆజాద్ కి గౌరవ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పొదిలి హరినాథ్ తెలిపారు. వైరాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పాలేరు నుంచి ప్రారంభమయ్యే మల్లు భట్టీవిక్రమార్క పాదయాత్ర 15వ తారీఖు సత్తుపల్లి నియోజకవర్గంలో ముగుస్తుందని తెలిపారు. 7 రోజులపాటు జరిగే పాదయాత్రకు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా ఆనాటి స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నటువంటి స్వాతంత్య్ర సమరయోధులకు సన్మానం చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తామని,ఈ పాదయాత్రకు నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హరినాథ్ పిలుపునిచ్చారు.

# రైతులకు ఇచ్చిన హామీని అమలుచేయాలి



తల్లాడ, ఆగస్టు 8, (ప్రభాతవార్త)

అఖిల భారత రైతు సంఘాలు పిలుపుమేరకు తహశీల్దార్‌కు సోమవారం పలువురు నేతు వినతిపత్రం అందజేసారు ఈ సందర్భంగా రైతుసంఘ నాయకులు అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా స్వాతంత్ర్యం నేడు కొందరికే పరిమితమైందని, ఇప్పటికీ విద్యావైద్యం అందరికీ అందుబాటులో లేదని కోట్లాది మంది సొంత స్థలం ఇల్లు లేని పేదలు దేశంలో ఉన్నారని అన్నారు దేశరక్షణ జవాన్ల నియమాకానికి ప్రజా వ్యతిరేక అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం వల్ల 14 లక్షల మంది జవాన్లన నియమించుకోవాల్సి ఉండగా 7 లక్షల మందితో మన రక్షణ వ్యవస్థను బలహీనపరిచే కుట్ర జరుగుతుందని చెప్పారు. దేశానికి అన్నం పెట్టే ఉత్పత్తిదారులైన రైతులకు కాంట్రాక్టు పద్ధతి వ్యవసాయాన్ని కట్టబెట్టటం కోసం చేసే నల్ల చట్టాలను చేసారని, ఈ నెల నల్లచట్టాలను తమ పోరాటం ద్వారా రైతులు రద్దు చేయించుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవడం కోసం రైతులు కార్మికులు జవాన్లు కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, ఎస్కే లాల్మియా, సిఐటియు నాయకులు చల్లా నాగేశ్వరరావు, దేవబత్తిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ వితరణ



తల్లాడ, ఆగస్టు 8, (ప్రభాతవార్త)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రీజియన్ ఛైర్‌పర్సన్ దారా శ్రీనివాసరావు వివాహ దినోత్సవం సందర్భంగా మల్లారంకు చెందిన చావల నాగమణి నిరుపేద మహిళ జీవనోపాధి కోసం కుట్టుమిషన్ వితరణ చేసారు. ఈ సందర్భంగా అద్యక్షులు మాట్లాడుతూ ఆర్‌సి దారా శ్రీనివాసరావు వివాహ దినోత్సవం సందర్భంగా నిరుపేద మహిళకు కుట్టుమిషన్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, వివాహ దినోత్సవం రోజున నిరుపేదలకు ఏదైనా సహాయం చేస్తే బాగుంటుందని చెప్పారు. శ్రీనివాసరావు కుట్టుమిషన్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసి మిట్టపల్లి నరసింహారావు, డిసి పులబాల వెంకటేశ్వరరావు, డిసి జవాజి నగేష్, సెక్రటరీ వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు కనకదుర్గ ప్రసాద్, మిట్టపల్లి కృష్ణ, బెల్లంకోండ ఆంజనేయులు, కెన్నెటి ప్రభాకర్‌రావు, కేతేపల్లిభాస్కరరావు, పసుమర్తి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ద్వారా రూ. 40 తో రాఖీల రవాణా



కల్లూరు, ఆగస్టు 08, (ప్రభాతవార్త)

కేవలం రూ. 40/-లతో రాష్ట్రంలో ఎక్కడ ఉండి ఎక్కడపైన మీ ఆత్మీయ రాఖీలను ఆర్టీసి కార్గో, పార్శిల్ కొరియర్ ద్వారా పంపవచ్చని సత్తుపల్లి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె. మునీర్ పాషా తెలిపారు. సోమవారం కల్లూరులో ఆయన బ్రోచర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కార్గో సేవలో దూసుకెళుతున్న ఆర్టిసి రక్షాబంధన్ వేళ ఆడబిడ్డలకు మరో సువర్ణ అవకాశాన్ని కల్పించిందన్నారు. రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరులకు నేరుగా వెళ్ళి రాఖీలు కట్టలేని ఆడబిడ్డల కోసం కార్గో ద్వారా రాఖీలను పంపనుంది. మీ ప్రేమ ఎంత దూరమైనా సురక్షితంగా ఆర్టిసి కార్గో పార్శిల్ ద్వారా రాఖీలు పంపవచ్చని పేర్కొన్నారు. రాఖీలు పండం మీ వంతు, సురక్షితంగా చేర్చడం మా వంతు అని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, వియం. బంజర, కల్లూరు కార్గో కౌంటర్ల ద్వారా ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9154298594 (సత్తుపల్లి), 8185851075 (వియం. బంజర్), 9154298598 (కల్లూరు), 9494232424 (అశ్వారావుపేట) నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు కార్గో ఇంఛార్జి నల్లగట్ల మారేశ్వరరావు పాల్గొన్నారు.

## తోపుదు బండి ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణి



కల్లూరు, ఆగస్టు 08, (ప్రభాతవార్త)

తోపుదు బండి ఫౌండేషన్ వారిచే మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం నోట్‌బుక్స్, స్టేషనరీ, పెన్సిళ్ళు, పెన్నులు, షార్పనర్స్ అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరువంచ నందు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అలాగే పాఠశాలలో కావాల్సినటువంటి మౌలిక వసతులు, లైబ్రరీ, రాక్స్, టైలరింగ్, మిషన్స్, గేమ్స్ మెటీరియల్స్ ఇంకా విద్యారంగపరమైనటువంటి ఐటమ్స్‌ను తోపుదు బండి ఫౌండేషన్ వారు తోడ్పాటును అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుజాత, మ్యాక్స్ టీచర్ మౌలాలి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరువంచ విద్యార్థిని మధులత జిపిఏ 9.7 సాధించినందుకు గాను విద్యార్థిని సత్కరించి ఉన్నత చదువుల కోసం రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పేరువంచ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాధిఖ్ అలికు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



సత్తుపల్లి, ఆగస్టు 8, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మండల పరిధిలోగల సరోజనాపురం గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఎడ్యుకేర్ ఫౌండేషన్ ఒక్కొక్కరికీ ఐదు నోట్ బుక్స్‌ను 30 మంది విద్యార్థులకు మొత్తం 150 రాత పుస్తకాలను అందజేయడం జరిగింది. సోమవారం పేదల నేస్తం పిలుపులో భాగంగా ద్యుకేర్ యువ కెరటాలు ముందడుగు వేసి పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పేదల నేస్తం వ్యవస్థాపకులు పాలమడుగు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ శ్రద్ధతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. చదువుకున్న పాఠశాలలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు అండగా నిలబడాలనే లక్ష్యసాధనతో ముందుకు దూసుకువెళ్తున్న ఎడ్యుకేర్ ఫౌండేషన్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుగాల అమృతరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూతనందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన ఎడ్యుకేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, మునుముందు ఇలాంటి సేవలు మరెన్నో అందించాలని ఆకాక్షిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు హర్ష, కొండపల్లి పవన్, ఫణి, సాయి హరీష్, కొండపల్లి పవన్, ఫణి, సాయి హరీష్ గ్రామ ప్రజలు బండి భవానీ, మణి, పెద్దగొండ్ల లావణ్య, కృష్ణ కుమారి, నాగేశ్వరమ్మ, నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెల సబ్సిడీ డబ్బులు నగదు బదిలీ చేయాలి

పెనుబల్లి, ఆగస్టు 8, (ప్రభాతవార్త)

గొర్రెల సబ్సిడీ డబ్బులు నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేక పెంపకం దారుల సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న యాదవ, కురుమలకు ఇస్తున్నటువంటి గొర్రెల పంపిణీలో భాగంగా రెండవ విడత రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నటువంటి గొర్రెల పంపిణి డిడిల రూపంలో కాకుండా రూ. 43,750/-లు చెల్లించాలని చెప్పి, వాటిని అకౌంట్ ద్వారా కలెక్టర్‌కు బదిలీ చేయాలని చెప్పడం జరుగుతుందని కానీ ఈ ప్రభుత్వం మొదటి విడత గొర్రెల పంపిణీ డిడిలు కట్టిన తరువాత నాలుగు సంవత్సరాలకు కూడా గొర్రెలు ఇవ్వని పరిస్థితి ఉందని, ఇప్పుడైనా డబ్బులు కట్టిన తరువాత గొర్రెలు ఇస్తారో లేదో అనే అనుమానంతో ప్రజలు భయాందోళనలతో ఉన్నారని కొంత మంది పేద ప్రజలు డబ్బులకై నానా ఇబ్బందులు పడుతూ వడ్డీలకు తెచ్చి కడుతున్నారని, కాబట్టి ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ ద్వారా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## తల్లాడలో 19వ రోజుకు చేరిన నిరసన దీక్షలు



తల్లాడ, ఆగస్టు 8, (ప్రభాతవార్త)

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కోట బలరాం మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, ముదిరాజ్, కోట శ్రీను, మీరా జాపాషా, గోపాలకృష్ణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ ముఖద్వారా ప్రతిష్టాపన



తల్లాడ, ఆగస్టు 8, (ప్రభాతవార్త)

పాత మిట్టపల్లిలో పునర్నిర్మాణం చేస్తున్న మల్లికార్జున స్వామి ఆలయం దారబంధనం (దర్వాజ)ను సోమవారం ఉదయం 9.36 గంటలకు వైభవంగా ప్రతిష్టించి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి నరసింహారావు, బ్రహ్మయ్య, మోరంపూడి సత్యనారాయణ, జగన్, భద్రగిరి, ఇందోజు రాజేష్, అజయ్, యరమల వీరారెడ్డి, చిత్తులూరి రమేష్, పి దర్గయ్య, శ్రీనివాసరావు, వేదపండితులు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలపై డిపివోకి వినతి

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 8

ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని, ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిపిఒకు వినతిపత్రం సమర్పించటం జరిగింది. జి.ఒ.నెం.51ని రద్దుచేయాలని అన్ని శాఖల ఉద్యోగులకు పెంచిన మాదిరిగానే 30శాతం పిఆర్సీ అమలు చేయాలని, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు, ఆఫీస్ అసిసెంట్ హోదా కల్పించాలని, పి.ఎఫ్., ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం ఏవో రాజేశ్వరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జాల రామయ్య, కె.మహేష్, ఎల్.రామారావు, వి.అనిత, యం.మల్లిఖార్జున్‌రావు, ఎం.వంశీ, భాస్కర్, బషీర్, రమేష్, ఎం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ పేరుతో వైన్‌షాపుల దోపిడీ

**-ఎంఆర్‌పి కంటే ఎక్కువ రేటుకు అమ్మకాలు-మద్యంప్రియుల జేబులకు చిల్లు-వ్యాపారులకు అధికారయంత్రం వత్తాసు**

<u>ఖమ్మంరూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త</u>

ప్రజల ప్రాణాలను హరించే మద్యం విచ్చలవిడి అయ్యింది. గ్రామాల్లో గొలుసు దుకాణాల దందా మరీ శృతి మించుతుంది. సారా సంపూర్ణంగా నిషేధంతో ప్రభుత్వం మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. వైన్‌షాపుల డ్రాలో షాపును దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్‌షాపులకు అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారు. దీంతో అందుబాటులో ఉండాల్సిన బ్రాండెడ్ సెలెక్టెడ్ మద్యం మందుబాబులకు దొరకటం లేదని ఆరోపణలు వినపడుతున్నాయి. మండలంలోని మద్యం షాపులన్నీ ఒకే సిండికేట్‌గా మారి మండలంలో ఉన్న బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తూ ఒక్కొక్క క్వార్టర్ బాటిల్‌ను రూ. 20రూపాయలకు అధికంగా విక్రయిస్తున్నారు. ఇకపోతే మార్కెట్‌లో కింగ్‌ఫిషర్ బీర్లకు గిరాకీ ఎక్కువ. వైన్‌షాప్ యజమానులు కింగ్‌ఫిషర్ బీర్లను బెల్ట్‌షాపులకు తప్పా వైన్‌షాపుల్లో తాగటానికి అడిగే వారికి లేదని సమాధానం చెపుతున్నారు. వైన్‌షాపుల్లో దొరకాల్సిన బ్రాండెడ్ సెలెక్టెడ్ మద్యం బాటిల్లు బెల్ట్‌షాపుల్లో ప్రత్యక్షం అవుతున్నాయి. దీంతో వైన్‌షాపుల్లో ఎమ్మార్పీకి దొరకవలసిన మద్యం బాటిళ్లను రూ. 40రూపాయలు అదనంగా చెల్లించి బెల్ట్‌షాపుల్లో కొంటున్నారు. అన్నీ తెలిసిన, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. అధికారులు, సిండికేట్ వ్యాపారుల మధ్య ఒప్పందంతోని ఈ దందా కొనసాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పొద్దస్తమానం కూలీ, నాలీ చేసి బతికే సామాన్య మానవుడి జేబులు గుల్లచేసి కోట్లు కూడబెడుతున్న మద్యం వ్యాపారులు పోటీపడి ఆస్తులు కూడబెడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారయంత్రాంగం మాత్రం వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకొని సామాన్యునికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వాతంత్రోద్యమ చరిత్ర పట్ల అవగాహనలేని భట్టి

<u>నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:</u>



స్వాతంత్రోద్యమ చరిత్ర పట్ల సిఎల్‌పి లీడర్ మల్లు భట్టివిక్రమార్కకు అవగాహన లేని అజ్ఞాని అని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్రమోడి అజాదికా అమృత్ మహోత్సవాలు నిర్వహిస్తుంటే సిఎల్‌పి లీడర్ మల్లు భట్టివిక్రమార్క తప్పుడు వ్యాఖ్యానాలు చేయడం అవివేకమని ఆయన విమర్శించారు. పితృవియోగంకు గురైన ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్‌ను సోమవారం ఆయన పరామర్శించారు. అంతకు ముందు మృతుడు రేగూరి రాజలింగం చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అజాది అమృత్ మహోత్సవం పేరుతో 75 ఏళ్ళ స్వాతంత్ర్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు అందరూ కలిసి రావాలని ఆయన చెప్పారు. ఎందరో మహనుభావుల త్యాగాల వలన మనకు స్వాతంత్రం లభించిందని, ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం అజాదికా అమృత్ పేరుతో త్యాగదనులను స్మరించుకునేందుకు ఉత్సవాలను నిర్వహిస్తోన్నారని ఆయన చెప్పారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రతి పౌరుడు తమ ఇళ్ళ పై జాతీయ జండాలను ఎగుర వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు తక్కెళ్ళపల్లి నరేందర్‌రావు, నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, నాయకులు భవనాసి దుర్గారావు, బండి నాగలింగేశ్వరరావు, బొడ్డుపల్లి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెలు పొందేందుకు సిద్దం కండి

<u>నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:</u>



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంను పొందేందుకు లబ్దిదారులు సిద్ధం కావాలని గొర్రెల పంపిణీ పథకం పాలేరు నియోజకవర్గం సమీక్ష అధికారి డాక్టర్ బోడేపూడి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్ధానిక గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు కూరాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన అబ్దిదారుల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ లోగా రెండవ విడత గొర్రెలు పొందే లబ్దిదారులు తమ వాటాధనంగా రూ. 43,450లు (25శాతం) ప్రభుత్వ ఆధేశాను సారంగా జిల్లా కలక్టర్ ఖాతాలో జమ చేయాలని ఆయన చెప్పారు. తర్వాతనే గొర్రెల పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు. 2017లో గొర్రెల యూనిట్ ధర రూ.రూ.1లక్షా, 25వేలు ఉండగా ఇప్పుడు రూ.1లక్షా 75వేలుగా ఉందని, అందువలన ప్రభుత్వం పెంచిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రాయితాగా రూ.1లక్షా 31వేల 250లు ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి గ్రామం నందు 1050 మంది లబ్దిదారులు ఉండగా 100 మంది లబ్దిదారులు మాత్రమే వాటాధనం చెల్లించారని, మిగతా వారు కూడా వెంటనే వారి వాటాధనంను చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారల సంఘం నాయకులు మెట్టెల నాగేశ్వరరావు, మన్నె కృష్ణారావు, తెల్లమేకల శేషు, చిలకల రాము, మెట్టెల నరేష్ , మేకల శ్రీను, మేకల కోటయ్య, చిన్నబోయిన మల్లయ్య, 'బి' లిస్టు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం

-మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి వెల్లడి

<u>నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:</u>

ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం చేస్తామని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు వెల్లడించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెస్సీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారధీక్షలు సోమవారం నాటికి 20వ రోజుకు చేరాయి. ఈ రిలేనిరాహారధీక్ష శిభిరాన్ని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు ప్రారంభించి ప్రసంగించారు. ఈ రిలేనిరాహారదీక్ష శిబిరంలో రామచంద్రాపురం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు



దుడ్డెల రాంబాబు, నాయకులు గుండెపోగు శ్రీకాంత్, కనకపూడి రవి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పాపన్న 372వ జయంతి సభ



<u>ముదిగొండ,ఆగస్టు 8, ప్రభాతవార్త :</u>

మండలంలోని బాణాపురం గ్రామంలో సర్దార్ పర్వాయి పాపన్న 372వ జయంతిసభ మరికంటిశ్రీనివాసరావు అద్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన మాట్లాడుతూ..... బాణాపురం ఏర్పాటు చేసినటువంటి అమరుల యాదిలో సామాజిక చైతన్య సభకు రావడం చాలా ఆనందదాయకమని, పర్వాయి పాపన్న తొలి బహుజన విప్లవ వీరుడని పాపన్న స్పూర్తితో మనసంఘం, కల్లుగీత కార్మికుల కోసం గత 65సంవతనసరాలుగా విశేష కృషిచేస్తుందన్నారు. అనంతరం జిల్లా అద్యక్షులు బోడపట్ల సుదర్శన్‌రావు మాట్లాడుతూ..... పాపన్న జయంతి ఉత్సవాలు గ్రామగ్రామాన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 18న ముగింపు ఉత్సవాలకు ఖమ్మం గౌడ సంఘ కార్మికులు పెద్దఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, సంఘం సీనియర్ నాయకులు వట్టికూటి వెంకటేశ్వర్లు,వత్సవాయి సైదులు, బెందు దాసుగౌడ్, గ్రామ గీత కార్మికులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలుగా రేగూరి వాసవి

<u>నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:</u>



నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ కమిటి అధ్యక్షురాలుగా కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి నియామకమైనారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు ఆధేశాలతో సోమవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు రేగూరి వాసవికి జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య నియామక పత్రాన్ని అందచేసారు. ఈ సందర్బంగా మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి మాట్లాడుతూ రాభోయే ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ విజయం కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని ఆమె చెప్పారు. అలాగే, మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని ఆమె చెప్పారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి భాధ్యతలను అప్పగించిన సిఎల్‌పి లీడర్ మల్లు భట్టివిక్రమార్కకు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాదు, జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలుగా రేగూరి వాసవి నియామకం కావడం పట్ల కాంగ్రేస్, యూత్ కాంగ్రేస్, మహిళా కాంగ్రేస్, అనుభంద సంఘాల నాయకులు, కాంగ్రేస్ ప్రజాప్రతినిధులు తమ హర్షం వ్యక్తం చేసారు.

## సిపిఎం నాయకుడు షేక్.రసూల్ మృతి

<u>నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:</u>

సుర్దేపల్లి గ్రామ సిపిఎం నాయకుడు షేక్.రసూల్ (71) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు రసూల్‌కు భాఇర్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మృతుడు రసూల్ భౌతికకాయం ను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు, మృతుడు రసూల్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే, మృతుడు రసూల్ మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో మండల సిపిఎం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, బలుసు ప్రమీల, బలుసు హనుమంతరావు, పెద్దిరాజు నరసయ్య, షంషుద్దీన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను చదువుపరంగా ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయాలి

**-ప్రతి సోమవారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఆశ్రమ పాఠశాల హెచ్ఎంలతో టెలికాన్ఫరెన్స్ ఉంటుంది**

**-75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల స్థాయి నుండి ఘనంగా నిర్వహించాలి**

**-ఆ మూడు పాఠశాలల్లో విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా చూడాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వారికి మెనూ ప్రకారం పౌష్టికారహారమైన ఆహారం అందించడమే కాకుండా చదువుపరంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండి వారికి ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా సంబంధిత ఏటిడివోలు, హెచ్ఎంలతో పాటు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు తన ఛాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నడుపబడుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల పనితీరుపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల చదువు పట్ల సంబంధిత ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్టు టీచర్లు, ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అదేవిధంగా పాఠశ్యాలలకు నియమించిన రిసోర్స్ పర్సన్‌లు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యటించి, పాఠశాలల యొక్క పనితీరును గమనించి తనకు తెలియజేయాలని అన్నారు. ప్రతి సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎంలతో మరియు ఏటిడివోలతో తప్పనిసరిగా టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించడం జరుగుతుందని, ఏమైనా విద్యపరంగా, మెనూ పరంగా విద్యార్థుల రక్షణ పరంగా, ఫిర్యాదులు ఏమన్నా వస్తే సంబంధిత హెచ్ఎంలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కొన్ని పాఠశాలలో అనగా ఏజిహెచ్ఎస్ ఇల్లందు, పడమటి నర్సాపురం, ఉప్పుసాకలో పిల్లల హాజరుశాతం తక్కువగా ఉందని, మూడు రోజుల్లో విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, లేని ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పాఠశాలలో జరుగుతున్న ప్రతి అంశం ఫోటోలు ద్వారా తనకు పంపించాలని సూచిస్తూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల స్థాయిలో ఘనంగా నిర్వహించడానికి సంబంధిత హెచ్ఎంలు ఇప్పటి నుండే ప్రణాళిక రూపొందించుకుని విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన పిల్లలకు మీ పరిధిలోని ప్రజాప్రతినిధులను పిలిపించుకుని పిల్లలుక బహుమతులు అందించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవీ, ఏసీఎంవో రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి

**- సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలి**

**- జేఏసీ నాయకుల డిమాండ్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు08:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చర్చల పేరుతో జాప్యంచేస్తున్న సింగరేణి యాజమాన్యం వెంటనే తమ వైఖరి మార్చుకోవాలని లేనిఎడల నిరవధిక సమ్మెను ఎదుర్కోవాల్సి వస్తుందని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ నాయకులు అన్నారు. సోమవారం హైదరాబాద్ రీజనల్ లేబర్‌కమీషన్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. లేబర్ కమిషన్ వద్ద జరిగిన చర్చలకు సింగరేణి యాజమాన్యం తరుపున అధికారులు హాజరుకాలేదన్నారు. దీన్ని నిరశిస్తూ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బి.శ్రీనివాసులుకు, సింగరేణిభవన్‌లో సీఅండ్ఎండీ పేసీలో జీఎం(పర్సనల్) ఏ.ఆనందరావుకు సమ్మెనోటీసు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కాంట్రాక్టు కార్మికులను పోరాటాలకు సిద్ధంచేయడానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని, 21వ తేదీ నుంచి 30వ తేదీవరకు కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి, సెప్టె ంబర్ మొదటివారంలో ఛలో హైదరా బాద్, సెప్టెంబర్ 9నుంచి నిరవధికసమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గుత్తుల సత్యనా రాయణ, బి.మధు, ఏ.వెంకన్న, కే.నాగభూషణం, ఎస్కే.యాకూబ్‌షావలీ, ఎండీ.రాసుదుద్దీన్, ఎర్రగాని కృష్ణయ్య, ఇనుపనూరి నాగేశ్వరరావు, జి.రమేష్, వై.ఆంజనేయులు, ఆర్.మధుసూదన్‌రెడ్డి, రవీంద్ర, డి.బ్రహ్మానందం, ఏ.మంగీలాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఔదార్యం చాటుకున్న వైరా ఎమ్మెల్యే

*జూలూరుపాడు, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన మిర్యాల కాసుల కుమారుడు వేణుగోపాల్ పెరియారిక్ వ్యాధితో గత పది సంవత్సరాలుగా బాధపడుతున్నాడు., విషయాన్ని టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు దొండపాటి శ్రీనివాసరావు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. కూలీ పనులు చేసుకొని జీవించే కాసుల కుటుంబానికి ఆరోగ్యశ్రీ లేకపోవడంతో తన కుమారుడికి ఆపరేషన్ చేయించే ఆర్థిక స్థోమత లేకుండా పోయింది. దీంతో వైరా ఎమ్మెల్యే వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చొరవతో నీలోఫర్ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. దీంతో వైరా ఎమ్మెల్యే, మంత్రిలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టండి

**-గురుకులం ఆర్సీవో మరియు ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

వర్షాకాలం నడుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఆశ్రమ, గురుకులం పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అందుకు సంబంధిత హెచ్ఎంలకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) ఇంచార్జ్ ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరి ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవీతో కలిసి ధరఖాస్తులు స్వీకరించి అర్హులైన ధరఖాస్తులను తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరిస్తూ, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా ధరఖాస్తుదారులు విన్నవించిన, సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ఎక్కువశాతం ధరఖాస్తుదారులు గురుకుల పాఠశాలలో అడ్మిషన్‌ల కొరకు, పాఠశాలల మార్పు కొరకు ధరఖాస్తులు చేసుకున్నారని, అదేవిధంగా ఐటిడిఏ ద్వారా లభించే స్వయం ఉపాధి పథకాల కొరకు ముఖ్యంగా వ్యవసాయం, పోడు భూముల సమస్య, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, ట్రైకార్ రుణాలు, వ్యవసాయ భూములలో త్రిఫేస్ కరెంటు, బోరు మరియు మోటార్లు భూ సంబంధమైన వ్యక్తిగత సమస్యలు కొరకు ధరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన ధరఖాస్తుదారులకు త్వరితగతిన రుణాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడంజరుగుతుందని ఆయన తెలుపుతూ, గిరిదర్బార్‌లో ధరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల యొక్క ధరఖాస్తులను, ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదుచ చేసి వారికి ఐటిడిఏ ద్వారాప్రవేశపెట్టిన రుణాలు తప్పనిసరిగా అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటిడివో నరసింమారావు, ఎస్వో సురేష్‌బాబు, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, జీసీసీ, గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఎస్‌డిసి ఐటిడిఏ కార్యాలయం సంబంధితంచిన పర్యవేక్షకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో హార్వెస్ట్ విద్యార్థికి గోల్డ్‌మెడల్

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 8 ప్రభాతవార్త*

7వ నేషనల్ షూటోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్ -2022లో తమ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుషూటోకాన్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తేదీలలో వరంగల్ పట్టణంలోని జి.డబ్ల్యు. ఎం.సి. ఇండోర్ స్టేడియ ంలో నిర్వహించిన 7వ నేషనల్ షూటోకాన్ కరాటే ఛాంప యన్‌షిప్ -2022 లో అండర్-10 కటా విభాగం లో తమ విద్యార్థి పి.నాగ భైరవ్ బంగా రుపతకం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా స్పైరింగ్‌లో కూడా ప్రశంసాపత్రం సాది ంచాం న్నారు. అంతేకాక బ్లాక్‌బెల్ట్‌తో పాటు మెమె ంటో సాధించటం అభినం దనీ యమన్నారు. సోమ వారం తమ ఛాంబర్‌లో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసం స్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విజేతను అభినందిస్తూ చిన్న వయస్సులోనే కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించటం, జాతీయ స్థాయిలో కటా, స్పైరింగ్‌లో విజేతగా నిలవడం గర్వకారణ మన్నారు. తమ పాఠశాలలో సి.సి.ఏలో భాగంగా ప్రతిరోజు కరాటే క్లాసులు నిర్వహించటం జరుగుతుందని దీనివల్ల ఎక్కడ పోటీలలోనైనా విజేతలుగా రాణిస్తున్నామన్నారు.



# మైనార్టీ విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*

2022-23 విద్యా సంవత్సరానికి నేషనల్ మైనార్టీస్ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ ఫ్రెష్, రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ప్రారంభమైనట్లు జిల్లా మైనార్టీ సంక్షేమఅదికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 30వ తేదీ వరకు ప్రీమెట్రిక్ కోసం, అక్టోబర్ 31వ తేదీ వరకు పోస్ట్ మెట్రిక్, మెరిట్ కం మీన్స్, సెప్టెంబర్ 30వ తేదీ వరకు బేగం హజరత్ మహల్ స్కాలర్‌షిప్పుల కోసం ధరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీలని, అభ్యర్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.